

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 18 మార్చి 2022 సంపుటి: 03 సంచిక: 189 పేజీలు: 4 వెల: రూ 3-00

# ఎపి అసెంబ్లీలో మళ్లీ అదే రగడ



అమరావతి,మార్చి17 ఎపి శాసనసభ సమావేశాల్లో జంగారెడ్డిగూడెం సారా మరణాలపై చర్చకు టీడీపీ సభ్యులు పట్టు వీడలేదు. సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి వరుసగా స్పీకర్ పోడియంను చుట్టు ముట్టి సభ్యులు ఆందోళన కొనసాగించారు. వరుసగా నాలుగోరోజు గురువారం కూడా అదేవిధంగా ప్రవర్తించిన సభ్యులపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేసారు. సభ జరుగకుండా అడ్డుకుంటున్న టీడీపీ సభ్యులను ఒక్కరోజు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీ నుంచి వరుసగా మూడో రోజు టీడీపీ ఎమ్మెల్యేలు సస్పెన్షకు గురయ్యారు. గురువారం ఉదయం సభ ప్రారంభమైనప్పటి నుంచి జే బ్రాండ్స్ మద్యం, నాటుసారాతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని టీడీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. సభలో చప్పట్లు కొడుతూ నిరసన తెలిపారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. టీడీపీ సభ్యుల ఆందోళనపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం శాసనసభ్యులు ఒక్కరోజు పాటు సభ నుంచి సస్పెండ్ చేశారు. సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నా రంటూ అసెంబ్లీలో ఉ

## సారా మరణాలపై టిడిపి ఆందోళన
## సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటన
## సభలో సెల్‌ఫోన్లు, ప్లకార్డులపై నిషేధం

న్న టీడీపీ సభ్యులందరినీ సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. నిన్న సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ నోటీసుఆర్డర్‌లో లేదని తిరస్కరిస్తున్నట్టు తెలిపారు. అలాగే అసెంబ్లీలోకి సభ్యులు ఎవ్వరూ మొబైల్, ప్లాకార్డులు, రెచ్చగొట్టే ఇతర కార్యక్రమాలు చేపట్ట వద్దని రూల్ నెంబర్ 317లో చేర్చనున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. కాగా... స్పీకర్ రూలింగ్‌పై టీడీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. సభలోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని స్పీకర్ రూలింగ్ ఇవ్వడంతో టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో సమయంలో మూడు ప్రాంతాల అభివృద్ధిపై చర్చ చేపట్టాలని వైసీపీ సభ్యులు కోరగా సభ ముగిసేలోగా విస్తృత స్థాయి ప్రత్యేక చర్చ చేపడతామని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సభలో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు ఆర్యవైశ్యులపై కపట ప్రేమను ఒలకబోస్తున్నారని విమర్శించారు. సొంత పార్టీలోని ఆర్యవైశ్య నేత శిద్దా రాఘవరావును అవమానించిన చరిత్ర చంద్రబాబుది అని ఆరోపించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఆర్యవైశ్య ద్రోహులని, రోశయ్యను చంద్రబాబు ఎన్నో ఇబ్బందులు పెట్టాడని పేర్కొన్నారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ టీడీపీ సభ్యులు సభను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారు ఆరోపించారు.

# సారా ఘటనపై మానవహక్కుల కమిషన్‌లో ఫిర్యాదు

## ఏపీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ వెల్లడి

విజయవాడ,మార్చి17: జంగారెడ్డిగూడెం నాటుసారా ఘటనపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని ఏపీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ 30 మంది మృతికి గల కారణాలు బయటకురావాలన్నారు. ఇప్పటి వరకు ఎక్సైజ్ మంత్రి సందర్శించలేదని విమర్శించారు. ఈ ఘటనపై హైకోర్టులో కూడా పిల్ దాఖలు చేస్తామన్నారు. సీఎం జగన్ ప్యాలెస్‌లో కూర్చుంటే పాలన సాగదన్నారు. నాటుసారా తాగి అనేకమంది చనిపోతున్నారని, అధికార యంత్రాంగం ఒత్తిళ్లకు భయపడి సహజ మరణలుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. జ్యూడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ పరిపాలన వైఫల్యం చెందిందని, బాధితులకు రూ. 50 లక్షల నష్టపరిహారం తక్షణమే అందించాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా మరణాలు సంభ వించాయి.. జరిగిన తప్పును గుర్తించాల్సింది పోయి లేనిపోని కారణాలు చెబుతూ బాధితులను మరింత వేధించడం దారుణమని శైలజానాథ్ అన్నారు. ఎక్సైజ్ అధికారులు కుండలు పగులగొట్టారు.. బెల్లపు ఊట ధ్వంసం చేసి సామగ్రిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు.. ఇంకా మసిపూసి మారేడుకాయ చేసే ప్రయ త్నాలు ఎవరి కోసం అంటూ.. ఇది జగన్ ప్రభుత్వం వైఫల్యం కాక మరోటి కాదన్నారు. బాధిత ఒక్కొక్క కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అంటూ శైలజానాథ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థ పాలన, లిక్కర్ పాలసీ వల్లే ఈ అనర్థం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎంత కప్పిపుచ్చుకున్న అది సాధ్యం కాదని, ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వెంటనే న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలకు మర్యాదగా నడుచుకోవడం, చనిపోయిన వారి పట్ల గౌరవంగా ఉండడాన్ని నేర్పాలన్నారు.

# రైతు భరోసా కేంద్రాల సేవలు అనుసరణీయం

## ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్
## అతి త్వరలో రైతు భరోసా కేంద్రాలను సందర్శిస్తా
## రాష్ట్రంలోని రసాయన రహిత సాగును గుర్తుచేసుకున్న గవర్నర్

అమరావతి మార్చ్ 17 రైతు భరోసా కేంద్రాల సేవలు అనుసరణీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఏక గవాక్ష విధానంలో రైతులకు అవసరమైన అన్ని సేవలను వారి చెంతనే అందించగలగటం సాధారణ విషయం కాదని అభినందించారు. రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, విధి విధానాలు, రైతులకు అందిస్తున్న సేవలపై వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య గురువారం రాజ్ భవన్ లో గౌరవ గవర్నర్ కు నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలను అందించాలని అకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ లో రసాయన రహిత వ్యవసాయం కూడా పెద్ద ఎత్తున చేపట్టటం రైతుల ఆసక్తిని వెల్లడి



చేస్తుందని, తాను గతంలో అయా వ్యవసాయ క్షేత్రాలను సైతం సందర్శించానని గుర్తు చేసుకున్నారు. మధ్యవర్తుల పాత్ర లేకుండా రైతుల నుండి చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయటం వారికి భరోసా నిస్తుందన్నారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ వ్యవసాయ దారుల వాస్తవ అవసరాలను గుర్తెరిగిన ప్రభుత్వం ఆర్ బికెలను స్దాపించి అన్ని రకాల సేవలను వారికి చేరువ చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏర్పాటు తదుపరి దేశంలోని ఐదారు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు వచ్చి అధ్యయనం చేసి వెళ్లారన్నారు. సమీపంలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించాలని ఈ సందర్భంగా గవర్నర్ కు విన్నవించగా, తదనుగుణ ఏర్పాట్లు చేయాలని రాజ్ భవన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియాను ఆదేశించారు. వ్యవసాయ శాఖ కమిషనర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ బికె కోసం ప్రభుత్వం పూర్తి స్దాయి ఉద్యోగులను నియమించిందని, ప్రతి రెండు వేల హెక్టార్లకు ఒక ఆర్ బికె సేవలు అందిస్తుందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం గ్రామం దాటి వెళ్ల వలసిన అవసరం లేకుండా ఈ కేంద్రాలు విశేష రీతిన సేవలు అందిస్తున్నాయన్నారు.

# తణుకు టీడీఆర్ బాండ్ల విషయంలో టీడీపీ హస్తం: మంత్రి బొత్స



అమరావతి: తణుకు టీడీఆర్ బాండ్ల విషయంలో టీడీపీ హస్తం ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆయన గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ.. టీడీపీ సానుభూతిపరులు అధికారులతో కుమ్మక్కయ్యారని మండిపడ్డారు. ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావుపై టీడీపీ ఆరోపణలు అర్ధరహితమని అన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. తణుకు టీడీఆర్ బాండ్ల జారీ విషయంలో టీడీపీ నేతలు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తణుకులో ఒకే సామాజిక వర్గానికి చెందిన టీడీపీ సానుభూతిపరులు అధికారులతో కుమ్మక్కయ్యారని మండిపడ్డారు. ఈ అక్రమాలపై తణుకు ఎమ్మెల్యే కారుమూరి పది రోజుల క్రితమే తనకు ఫిర్యాదు చేశారని గుర్తుచేశారు. కారుమూరిపై టీడీపీ ఆరోపణలు అర్ధరహితమని, అక్రమాలకి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకున్నామని, పూర్తిస్థాయి విచారణకి కూడా ఆదేశించామని పేర్కొన్నారు. మాట్లాడటానికి విషయం లేక అసెంబ్లీలో టీడీపీ నేతలు ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మద్యపాన నిషేధం అమలు చేసింది ఎన్టీఆర్ అయితే దానికి తూట్లు పొడిచింది చంద్రబాబు కాదా? అని సూటిగా ప్రశ్నించారు. మద్య నిషేధం అమలు చేస్తామని తాము చెబుతున్న విధంగానే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోమవారం సాయంత్రం ఉద్యోగ సంఘాలతో పెండింగ్ అంశాలపై మరోసారి చర్చించనున్నామని మంత్రి బొత్స తెలిపారు.

గవర్నర్ ప్రసంగం రోజే..: అంబటి

టీడీపీ సభ్యులు అసాధారణంగా ప్రవర్తించారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ సభ్యులు స్పీకర్ పట్ల అనుచితంగా ప్రవర్తించారని దుయ్యబట్టారు. టీడీపీ తీరు శాసనసభను కించపరిచే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం రోజే టీడీపీ వైఖరి బయటపడిందని తెలిపారు. స్పీకర్ పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిని సస్పెండ్ చేయకుండా ఏం చేస్తామని అన్నారు.

# రాజధానిపై ప్రభుత్వానికే స్పష్టత లేదు: లోకేష్



అమరావతి: రాజధానిపై ప్రభుత్వానికే స్పష్టత లేదని నారా లోకేష్ తప్పుబట్టారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని తమ విధానమని ప్రకటించారు. నవ్వుతూ అసత్యాలు చెప్పడం జగన్‌కు అలవాటైందని విమర్శించారు. రాష్ట్రపతి, ప్రధానులకే అబద్ధాలు చెప్పగలిగే ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. పెగాసెస్ తాము కొనుగోలు చేసుంటే జగన్ అధికారంలోకి వచ్చేవారా? అని ప్రశ్నించారు. వ్యవస్థలు శాశ్వతమని నమ్మే వ్యక్తి చంద్రబాబు అని, ఆయన ముందుచూపు వల్లే సీఆర్డీఏ చట్టం గెలిచిందని తెలిపారు. జంగారెడ్డిగూడెం ఘటనపై రాజకీయాలు చేస్తున్నారనడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై తాము పోరాడుతూనే ఉంటామని లోకేష్ ప్రకటించారు.

# మరో మూడు రోజులు జాగ్రత్త.. వాతావరణ శాఖ అలర్ట్..

## నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడన
## ఉష్ణోగ్రతలు ఇంకా పెరుగుతాయంటున్న అధికారులు

అమరావతి/ విశాఖపట్నం: రోహిణి కార్తె రాలేదు.. మార్చి నెలలోనే ఉన్నాం..



ఎండలు మాత్రం రోళ్లు పగిలేలా మండుతున్నాయి. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఎండ మండిస్తుంటే .. మే నెలలో అగ్గి రాజుకున్నట్లు ఉంటుందని ప్రజలంతా ఆందోళన చెందుతున్నారు. బుధవారం రాష్ట్రంలో పలుచోట్ల 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రెంటచింతల, నంద్యాలలో 42 డిగ్రీలు, విజయవాడలో 41 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వడగాలుల తీవ్రత కూడా పెరిగినట్లు వాతావరణ శాఖ తెలిపింది. విశాఖ జిల్లాలో వడ గాలుల తీవ్రత ఎక్కువగా ఉంది. వచ్చే రెండు మూడు రోజులు ఉష్ణోగ్రతలు ఇదే విధంగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. పొడిగాలులు వీస్తుండటంతో 40 డిగ్రీలు నమోదైనా.. 44 డిగ్రీలకు పైగా వేడి ఉంటుందని చెబుతున్నారు. దీనికి తోడు నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఈ నెల 19న తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మార్చి 20న వాయుగుండంగా, 21న తుపానుగా మారి 23న బంగ్లాదేశ్, మయన్మార్ పరిసరాల్లో తీరం దాటొచ్చని తెలిపారు. దీని ప్రభావం రాష్ట్రంపై ఉండదని, అయితే గాలిలోని తేమనంతటినీ ఈ తుపాను లాగెయ్యడంతో పొడి వాతావరణం మరింత ఎక్కువై, ఎండ తీవ్రత భారీగా ఉండే ప్రమాదముందని హెచ్చరించారు.

# సాయుధ దళాలకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించొద్దు : పార్లమెంటరీ కమిటీ

న్యూఢిల్లీ : సాయుధ దళాలకు బడ్జెట్ కేటాయింపులను తగ్గించవద్దని రక్షణ రంగంపై పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసు చేసింది. పొరుగు దేశాలతో ఉద్రిక్తతలు పెరుగుతున్న విషయాన్ని గుర్తు చేసింది. బీజేపీ ఎంపీ జువల్ ఓరం నేతృత్వంలోని ఈ కమిటీ లోక్‌సభకు తన నివేదికను ఇటీవల సమర్పించింది. మన పొరుగు దేశాలతో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో రక్షణ రంగంలో సర్వసన్నద్ధతతో వ్యవహరించాలంటే బడ్జెట్ కేటాయింపులను తగ్గించరాదని తెలిపింది. బడ్జెట్ కేటాయింపులను తగ్గిస్తే, రక్షణ దళాల సర్వసన్నద్ధతకు సానుకూలత ఉండదని తెలిపింది. కేపిటల్ బడ్జెట్‌ను నాన్ లాప్సబుల్, రోల్-ఆన్ స్వభావంగలదిగా తీర్చిదిద్దాలని ఈ కమిటీ గతంలో ఇచ్చిన



నివేదికల్లో కోరింది. నాన్ లాప్సబుల్ డిఫెన్స్ మోడర్నైజేషన్ ఫండ్ ఏర్పాటును పరిశీలిస్తున్నట్లు గతంలో చెప్పినట్లు గుర్తు చేసింది. 2022-23 సంవత్సరానికి కేపిటల్ హెడ్ క్రింద రూ.2,15,995 కోట్లు డిమాండ్ చేయగా, కేటాయించినది మాత్రం రూ.1,52,369.61 కోట్లు అని పేర్కొంది. ఈ విధంగా నిధులను తగ్గించడం వల్ల రక్షణ దళాల కార్యకలాపాల సన్నద్ధతకు విఘాతం కలుగుతుందని తెలిపింది. బడ్జెట్ అంచనాల దశలో 2022-23లో ప్రతిపాదిత బడ్జెట్, కేటాయింపు బడ్జెట్ మధ్య చాలా వ్యత్యాసం ఉందని తెలిపింది.







# సంపాదకీయం

శుక్రవారం 18 మార్చి 2022

## కరోనా ముప్పు ఇంకా ఉందా

కొవిడ్ 19 వ్యాప్తి ఇంకా తొలగిపోలేదు. అది ఇప్పుడే అంతమవుతుందని అనుకోవడం లేదు. కరోనా వ్యాప్తి మరింత ఉద్ధృతంగా ఉండబోతోందా అనే ప్రశ్నలు వస్తున్నాయి. వీటికి సమాధానాలు వెతికే ముందు ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందో చూద్దాం. ఒమిక్రాన్ వేరియంట్ వ్యాప్తి ఇంకా తీవ్ర స్థాయిలోనే ఉంది. ఇటీవల కొన్ని వారాల పాటు తగ్గుముఖం పట్టిన కేసులు తాజాగా మళ్లీ పెరుగుతున్నాయి. పరీక్షల సంఖ్య భారీగా తగ్గినప్పటికీ.. కేసులు పెరుగుతున్నాయి. వ్యాక్సినేషన్ రేటు ఎక్కువగా ఉందని చెప్పి కొన్ని ప్రాంతాల్లో కొవిడ్ నిబంధనలను ఎత్తివేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నాయి. కరోనా ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. ఇకపై స్వేచ్ఛగా జీవించవచ్చని అంతా భావించారు. ప్రపంచ దేశాలను ఆర్థికంగా, ఆరోగ్యంగా తీవ్ర దెబ్బ తీసిన కరోనా థార్డ్ వేవ్ త్వరగా ముగిసింది.. ఇకపై మరో వేవ్ రాదని అంతా సంతోషించే లోపే మరోసారి కరోనా వార్తలు కలవరపెడుతున్నాయి. చైనాలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రపంచం మరోసారి ఉలిక్కి పడింది. 2020 మార్చి తర్వాత రికార్డు స్థాయిలో రోజువారీ కేసులు నమోదవుతున్నాయి. వివిధ నగరాల్లో పాజిటివ్ కేసులు పెరగడంతో కఠిన ఆంక్షలతో పాటు లాక్‌డౌన్ విధించారు. సోమవారం ఒక్కరోజే 2,300 కేసులు రికార్డ్ అయ్యాయి. ఒక రోజు ముందు 3,400 కేసులు నమోదయ్యాయి. చైనాలో గడిచిన రెండేళ్లలో రోజువారీ కేసుల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం. చైనాలో పెరుగుతోన్న ఈ కేసుల సంఖ్య మరోసారి భారత్‌కు కరోనా ముప్పు తప్పదా అన్ని ప్రశ్నలు తలెత్తేలా చేస్తున్నాయి. భారత్‌లో నాలులో వేవ్ కచ్చితంగా ఉంటుందని వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఈసారి కరోనా ప్రభావం ఏకంగా 75 శాతం మందిపై పడొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత్‌లో కరోనా ః౦.2 వేరియంట్‌తో మూడో వేవ్ వచ్చింది. ఇప్పటికీ ఆ వేరియంట్ ఆనవాళ్లు ఉండడంతో నాలుగో వేవ్‌కు అవకాశం ఉందని కోవిడ్ 19 టాస్క్ గ్రూప్‌ను లీడ్ చేస్తున్న డాక్టర్ ఎన్‌కే అరోరా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐఐటీ ఖరగ్‌పూర్ చేసిన అధ్యయనాల్లోనూ భారత్‌లో ఫోర్త్ వేవ్ తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అంచనాల మేరకు జూలైలో నాలుగో దశ ప్రభావం మొదలువుతుందని తెలిపారు. ఇదిలా ఉంటే రెండుడోస్‌ల వ్యాక్సిన్, సీనియర్ సిటిజన్స్‌కి బూస్టర్ డోస్ కారణంగా కొవిడ్ మరణాలను భారత్ అదిగమించదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరణాల విషయంలో నాలుగోవేవ్ ప్రభావాన్ని మాత్రం ఇప్పుడే అంచనా వేయలేమని చెబుతున్నారు. ఇక దేశంలో 12 నుంచి 14 మధ్య టీనేజర్స్‌కి కూడా వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఫోర్త్ వేవ్‌పై పెద్దగా ఆందోళన అవసరం లేదని ఎన్‌కే అరోరా అభిప్రాయపడుతున్నారు. మిక్రాన్, కరోనా కేసులు తగ్గలేదని, వాటి వ్యాప్తి ఇంకా తీవ్ర స్థాయిలోనే ఉందని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా ఒమిక్రాన్ వ్యాప్తి ఇంకా తీవ్ర స్థాయిలోనే ఉందని, స్వల్ప విరామం తర్వాత వైరస్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయని పేర్కొంది. కొవిడ్ నిబంధనలు తొలగించిన ప్రాంతాల్లో వైరస్ మళ్లీ విజృంభిస్తోందని, తెలిపింది. చైనా సహా కొన్ని దేశాల్లోనూ కరోనా ఉద్ధృతి మళ్లీ పెరుగుతున్నందున.. డబ్ల్యూహెచ్ఓ ఎపిడెమిలాజిస్ట్ మరియా వాన్ ఖెర్ఖోవ్ ట్విటర్ వేదికగా వెల్లడించారు. డబ్ల్యూహెచ్ఓ గణాంకాల ప్రకారం.. మార్చి 7-13 మధ్య ప్రపంచవ్యాప్తంగా కొత్త కేసులు 8శాతం పెరిగాయి. అత్యధికంగా దక్షిణ కొరియా, వియత్నాం, జర్మనీ దేశాల్లో ఈ పెరుగుదల కన్పించింది. కరోనా సవాళ్లను ఎదుర్కోవడంలో దేశాలను బట్టి భిన్నమైన పరిస్థితులు ఉండొచ్చని మరియా అభిప్రాయపడ్డారు. కానీ మహమ్మారి మాత్రం ఇంకా అంతం కాలేదని.. దీనిపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షలు, జీనోమ్ సీక్వెన్సింగ్‌లు, వ్యాక్సినేషన్‌ను మరింత పెంచాలన్నారు. చైనాలో గత కొద్ది రోజులుగా కరోనా మళ్లీ విజృంభిస్తోన్న విషయం తెలిసిందే. కొత్త కేసులు రెండేళ్ల గరిష్ఠ స్థాయిలో నమోదవుతున్నాయి. దీంతో అప్రమత్తమైన చైనా ప్రభుత్వం మరోసారి ఆంక్షలు విధించింది. చైనా వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల మంది లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయారు.

## ఒంటిమిట్ట కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు




కడప, మార్చి 17,శ్రీరామనవమి వస్తుందంటే చాలు అందరి చూపు భద్రాచలం వైపే.. భద్రాద్రిలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ, నవ్యంధ్రప్రదేశ్‌గా విడిపోయిన అనంతరం ఏపీలో సీతారాముల కళ్యాణాన్ని అధికారికంగా కడప జిల్లాలోని ఒంటిమిట్టలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 15న ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి ప్రభుత్వ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ ప్రతిష్టాత్మకంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. గత రెండేళ్లుగా కరోనా నేపథ్యంలో పరిమితంగా నిర్వహించగా .. తాజాగా రెండేళ్ళ తరువాత ఒంటిమిట్ట రాములోరి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.కోదండ రాముడి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను టీటీడీ జెఈవో , కడప కలెక్టర్ కలెక్టర్ విజయరామరాజు పరిశీలించారు. ఏప్రిల్ 10 నుండి 18వ తేదీ వరకు కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు టిటిడి ఘనంగా నిర్వహించనుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుక కావడం, రాష్ట్ర ప్రముఖులు విచ్చేయనుండడంతో జిల్లా యంత్రాంగం టీటీడీతో కలిసి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి వేళలో సీతారాముల కల్యాణోత్సవం చేస్తున్నందున ఆలయాన్ని అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. భక్తుల రక్షణ కోసం ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. అగ్నిమాపక వాహనం , వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరం, హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు చేశారు.ఒంటిమిట్టలో పున్నమి వెన్నెలలో సీతారాముల కళ్యాణం : దేశంలో అన్ని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణం చైత్ర మాసం నవమిరోజున పగలు జరిగితే.. ఒంటిమిట్టలో మాత్రం రాత్రి జరుగుతుంది. చైత్ర మాస పౌర్ణమి రోజున సీతారాముల కళ్యాణం జరుగుతుంది. శ్రీరామ నవమి ముందు రోజు నుంచి 11 రోజుల పాటు ఈ ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. పౌర్ణమిరోజు రాత్రి స్వామివారి కల్యాణం ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఏపీ ప్రభుత్వం కోదండ రామస్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణం జరిపిస్తారు.సీతారాముల కళ్యాణం రాత్రి జరగడానికి కారణం ఏమిటంటే: చారిత్రాత్మక నేపథ్యం ఉన్న కోందండరామ స్వామి ఆలయంలో స్వామి ఆలయంలో పున్నమి వెన్నెలలో కళ్యాణం జరగడానికి పురాణాల్లో ఒక కథనం ఉంది. విష్ణుమూర్తి, లక్ష్మీదేవి వివాహం పగటి సమయంలో జరుగుతుంది. తాను అక్క లక్ష్మీదేవి పెళ్లిని చూడలేక పోతున్నానని చంద్రుడి విష్ణుమూర్తికి చెప్పడంతో.. నీ కోరిక రామావతారంలో తీరుతుందని విష్ణుమూర్తి చంద్రుడికి వరమిస్తాడు. అందుకే ఈ ఆలయంలో నవమి రోజు కాకుండా చైత్రశుద్ధ పౌర్ణమి నాడు నిండు పున్నమి వెన్నెల సాక్షిగా సీత రాముడి వివాహం వేడుక జరుగుతుంది.ఈ ఆలయం స్పెషాలిటీ ఏమిటంటే: ఈ ఆలయంలోని గర్భగుడిలో పూజలను అందుకుంటున్న సీతా రామలక్ష్మణులు ఏక శిలా నిర్మితాలు. రామ భక్తుడు ఆంజనేయ స్వామి గర్భగుడిలో కాకుండా ప్రత్యేకంగా సంజీవరాయుడుగా కొలువై ఉన్నాడు.

## చెత్తతో కాసులు....

తిరుపతి, మార్చి 17,తిరుపతి నగరం జనాభా సుమారు 4 లక్షలకు పైమాటే. రోజూ 60 నుంచి 80 వేల మంది యాత్రికులు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రముఖ యాత్రాస్థలం కావడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపార కేంద్రాలు వెలిశాయి. ఈ క్రమంలో తిరుపతి నగరంలో ప్రతిరోజూ 197 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో 123 టన్నుల తడిచెత్త(కూరగాయల వ్యర్థాలు, హోటల్ వేస్ట్‌తో కలపి) కాగా పొడి చెత్త 50 టన్నుల వరకు ఉత్పత్తి అవుతోంది. భవన నిర్మాణ వ్యర్థాలు ప్రతిరోజు 25 టన్నుల వరకు ఉంటున్నాయి. ఈ చెత్త నిర్వహణకు రేణిగుంట సమీపంలోని తూకివాకం గ్రీన్‌సిటీలో అనేక ప్లాంట్లు అందుబాటులో ఉన్నాయి. తడిచెత్త నుంచి బయోగ్యాస్, సేంద్రియ ఎరువులు తయారు చేస్తూ ఆదాయాన్ని గడిస్తున్నారు. ఇటీవల భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను ప్రారంభించారు. గత ఏడాది డిసెంబర్‌లో పొడిచెత్త నిర్వహణ ప్లాంట్‌ను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించగా.. అనతికాలంలోనే ఈ ప్లాంట్ కాసుల వర్షం కురిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన జీవనాన్ని కల్పించేందుకు 2016లో స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించింది. 2017 నుంచి నగరాల మధ్య స్వచ్ఛపోటీలను నిర్వహిస్తూ వివిధ అంశాల్లో జాతీయ, రాష్ట్రస్థాయి ర్యాంకులు ప్రకటిస్తూ ప్రోత్సాహకం అందిస్తోంది. స్వచ్ఛతలో టాప్?3లో మెరవగా చెత్తనిర్వహణలో తిరుపతి జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. గడిచిన మూడేళుగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో తిరుపతి తన పరపతిని కొనసాగిస్తూ అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఇక్కడి అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు, పటిష్టమైన నిర్వహణ వ్యవస్థలతో తిరుపతికి జాతీయ స్థాయిలో కీర్తికిరీటాన్ని తెచ్చిపెట్టాయి. తిరుపతి మున్సిపాలిటీ 1886లో ఏర్పాటైంది. 2007లో మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయ్యింది. పురపాలక సంఘంగా ఏర్పాటై 136 ఏళ్లు పూర్తిచేసుకుంది. గడిచిన దశాబ్దాల నుంచి తిరుపతిలో ఉత్పత్తి అయ్యే చెత్తను పూడ్చిపెట్టడం, కాల్చడం, ఆపై రామాపురం డంపింగ్ యార్డుకు తరలించారు. గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనల మేరకు స్వచ్ఛభారత్ మిషన్ చెత్తను పూడ్చిపెట్టడం, తగలపెట్టడాన్ని నిషేధించింది.ఈ క్రమంలో చెత్త నిర్వహణపై అడుగులు పడ్డాయి. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సరికొత్తగా ఆలోచించి చెత్త నుంచి సంపదను సృష్టించడంపై దృష్టిసారించింది.తిరుపతి నగరంలో ఉత్పత్తి అయిన చెత్త బంగారంలా అమ్ముడుపోతోంది. ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే చెత్త నుంచి 50 టన్నుల మేర పొడి చెత్త వేరుచేస్తున్నారు. ఈ చెత్తను డ్రైవేస్ట్ ప్లాంట్‌కు తరలించి సెగ్రిగేషన్ చేస్తున్నారు. ఈచెత్తను కొనుగోలు చేసేందుకు వివిధ సంస్థలు ముందుకు రాగా బెంగళూరుకు చెందిన ఎంఎం ట్రేడర్స్ కిలో చెత్తను రూ.2కు కొనేందుకు ముందుకొచ్చింది. రోజూ 50 టన్నుల చెత్తను మున్సిపల్ కార్పొరేషన్ ఆ సంస్థకు విక్రయించి తద్వారా రోజుకు లక్ష రూపాయలు, నెలకు రూ.30 లక్షల ఆదాయాన్ని గడిస్తోంది. ఏడాదికి రూ.3.6 కోట్ల ఆదాయాన్ని పొందనుంది. ప్లాంట్ నిర్వహణకు ఖర్చుచేసిన రూ. 8 కోట్లను కేవలం రెండు సంవత్సరాల, రెండు నెలల్లోనే ఆర్జించనుంది. ఆపై పూర్తిగా ఆదాయం తెచ్చిపెట్టనుంది.

## పవన్ ది రాజకీయాల్లో సినిమాయేనా..?



విజయవాడ, మార్చి 17, అవును.. సినిమాల్లో నటించినంత సులువు కాదు రాజకీయాల్లో రాణించడం. నిత్యం ప్రజల్లో ఉంటేనే అక్కడ సక్సెస్ సాధ్యమవుతుంది. సినిమాలను కారవాన్ లో కూర్చుని సక్సెస్ చేసుకోవచ్చు. కానీ రాజకీయాల్లో నమ్మకం, ప్రజల్లో నిరంతరం ఉంటేనే సక్సెస్ లభిస్తుంది. ఇది ఎప్పుడో ఎక్కడో చూసి చెప్పింది కాదు. మన కళ్లముందే అనేక మంది సినీహీరోలు రాజకీయ పార్టీలు పెట్టి రాణంచలేకపోయారు. ఇప్పుడు మరోసారి పవన్ కల్యాణ్ జనసేన అంశం కూడా చర్చనీయాంశమైంది. పార్టీలు... పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టి ఆ తర్వాత ఏమయిందో అందరికీ తెలిసిందే. ఏపీలో ఒక్క ఎన్టీఆర్ కు తప్ప మరే సినీనటుడికి ముఖ్యమంత్రి అయ్యే ఛాన్స్ దక్కలేదు. అంతెందుకు పొరుగున ఉన్న తమిళనాడులో కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యమ్ పార్టీ పెట్టి రెండు ఎన్నికల్లోనూ జీరో రిజల్ట్ సాధించారు. లక్షల సంఖ్యలో అభిమానులున్న రజనీకాంత్ సయితం రాజకీయాల్లో సమయం వెచ్చించలేక ఏకంగా పార్టీ పెట్టే ఆలోచననే విరమించుకున్నారు. సినిమాలతో సంబంధం లేకపోయినా, ప్రజల్లో పెద్దగా పరిచయం లేకపోయినా రాజకీయాల్లో రాణించగలిగిన వారు లేకపోలేదు. అరవింద్ కేజ్రీవాల్ ఆ కోవలోకి చెందిన వారే. కేవలం నిత్యం పార్టీని ప్రజల్లో ఉంచడం, ఆయనపై ఉన్న విశ్వసనీయతే ఆమ్ ఆద్మీ పార్టీ రెండు రాష్ట్రాల్లో అధికారంలోకి రాగలిగింది. ఇక పవన్ కల్యాణ్ విషయానికి వస్తే ఆయన ఎప్పుడూ ప్రజల్లో ఉండరు. ఆయనకు అవసరం వచ్చినప్పుడు జనంలోకి వస్తారు. వచ్చి నాలుగు సినిమా డైలాగులు చెప్పి, ఊగిపోతూ ఉపన్యాసం చెప్పి వెళ్లిపోతారు. ప్రాణాలకు తన ప్రాణం అడ్డువేస్తానని చెప్పి పత్తాలేకుండా పోతాడు. ఇది పవన్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయం.వివాహానికి వధువు నిరాకరించిందా ఎప్పుడు ఎలాంటి నిర్ణయం? నిజానికి జనసేన పార్టీ పెట్టిన తర్వాత జరిగిన ఎన్నికలలో ఆయన పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. టీడీపీ, బీజేపీకి మద్దతు పలికారు. మరి అప్పుడు ఎవరి చరిష్మాయో తెలియదు కాని ఆ కూటమి గెలవడంతో టీడీపీ విజయంలో తన పాత్ర ఉందని పవన్ ఇప్పటికీ భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీని వ్యతిరేకించారు. కమ్యునిస్టులు, బీఎస్పీతో కలసి ప్రయాణాన్ని సాగించి బొక్కబోర్లా పడ్డారు. ఫలితాలు వచ్చిన వెంటనే బీజేపీ పంచన చేరారు. ఆయన ఇప్పటికీ బీజేపీ అధినాయకత్వం గీచిన గీత దాటని పరిస్థితి. ప్రత్యేక హోదా గురించి కూడా ఆయన మాట్లాడటం లేదంటే రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి మరీ బీజేపీని వెనకేసుకు వస్తున్నారన్న టాక్ వినపడుతుంది..... ఇప్పుడు మరోసారి టీడీపీతో జత కడతానని పరోక్షంగా పవన్ కల్యాణ్ సంకేతాలు ఇవ్వడం క్యాడర్ లో నిరుత్సాహం కలిగించింది. నాయకుడనే వాడు తాను ముఖ్యమంత్రిని అవుతానని చెప్పాలి. అంతేకాని అవతలివాడిని ముఖ్యమంత్రిని చేయడం కోసం పనిచేయమని క్యాడర్ కు పిలుపు ఇవ్వకూడదు. ఇప్పటి వరకూ ప్రజల్లోనే పవన్ కు విశ్వసనీయత లేదు. ఇప్పుడు క్యాడర్ లో కూడా ఆలోచన బయలుదేరింది. ఎన్నిక ఎన్నికకు ఇలా పార్టీలు మారుస్తుండటం ఆయన రాజకీయ పరిణితికి అద్దం పడుతుంది. నాయకుడు కావాలని కోరుకునే వాడు తానే సాధించాలనుకుంటాడు. స్వయం శక్తి లేని వాడే ఇతరులపై ఆధారపడతారు. పవన్ కూడా అంతే. ఒంటరిగా జగన్ ఓడించలేమని నమ్మి అందరినీ ఏకం చేస్తానని ఊగిపోతూ ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరో మూడు నెలల వరకూ మళ్లీ పవన్ క్యాడర్ కు కూడా అందుబాటులోకి రారు. కేవలం పవన్ ది రాజకీయాల్లో ఒక్కరోజు సినిమాయే.

## అస్లాం ఫోరెన్సిక్ నివేదిక ఎక్కడా?

### గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బంధువుల ఆరోపణ

విజయవాడ కృష్ణా జిల్లా లో సంచలనం సృష్టించిన అస్లాం మృతి ఘటనలో తొలినుంచి అనేక అనుమానాలు ఉన్నాయని బంధువులుఆరోపిస్తునేఉన్నారు. ఈ వ్యవహారంపై రాజకీయపక్షాలు మైనారిటీ నేతలు ఆందోళన చేపట్టారు.కొత్తపేట పోలీసులకు అందజేశామని, ఫోరెన్సిక్ అధికారులు స్పష్టం చేశారని, అస్లాం బంధువులు పేర్కొన్నారు. అస్లాంమృతి ఘటనలో న్యాయం చేయాలని ఫోరెన్సిక్ నివేదిక గురించి వివరాలు వెల్లడించాలని, విజయవాడపశ్చిమ ఏ సి పి హనుమంతరావు నుఅస్లాం బంధువులు కలవడం జరిగింది. అయితే కొత్తపేట పోలీస్ అధికారులు సెలవులో ఉన్నారని, ఫోరెన్సిక్ నివేదిక సంబంధించిన రికార్డులను లాకర్లో పెట్టి తాళం వేసుకొని వెళ్లడంతో ఆ నివేదికలో ఏముందో తెలీదని ఏసీపీ పేర్కొన్నారని. ఏసీపీ కుంటిసాకులు చెబుతున్నారని, బంధువులు ఆరోపిస్తున్నారు. ఇక్కడే తమకు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విజయవాడ నగరంలో సంచలనంగా మారిన అస్లాం మృతి ఘటన పై వాస్తవాలు వెలికితీసే క్రమంలో కొంతమంది పక్కదారి పట్టించి, అసలు అస్లాం కుటుంబ సభ్యుల్లో కీలక అనుమానం ఉన్న ఒక వ్యక్తికి ఈ కేసుతో సంబంధం ఉన్నట్టుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అన్వర్ కు ఉన్న సంబంధాల గురించి, ఊరూ,వాడంత తెలియజేస్తున్నా, కొంతమంది పోలీసులు మాత్రం వారి మధ్య ఎటువంటి వ్యవహారాలు లేవని, గుడ్డిగా బలవంతంగా అధికారం చేతిలో ఉందని, అధికారాన్నీ అడ్డుపెట్టుకుని, నోళ్లు మూయించే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు.

## ఉంగరం జాతకం మారుస్తుందా

గుంటూరు, మార్చి 17, వన్ కల్యాణ్‌కు నమ్మకాలు ఎక్కువే. ఆయన దేవుళ్లను పూజిస్తారు. పండగలు జరుపుకుంటారు. ఆచారాలు పాటిస్తారు. సంప్రదాయాలను గౌరవిస్తారు. అన్ని మతాలను సమానంగా చూస్తూనే.. హిందుత్వాన్ని తు.చ. తప్పకుండా ఫాలో అవుతుంటారు. అదే కోవలో.. ఇటీవల జాతకాలు, ఉంగరాల మీద కూడా జనసేనానికి గురి కుదిరిందని అంటున్నారు. ఆ ఫలితమే.. జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ కుడిచేతి ఉంగరపు వేలికి.. పే..ద్ద పగడపు ఉంగరం ధరించారని చెబుతున్నారు. అవును, గతంలో ఎప్పుడూ పవన్ ఇలా ఉంగరాలు, గొలుసులు గట్రా వేసుకుని కనిపించింది లేదు. కానీ, ఆ బహిరంగ సభలో జనసేనాని చేతికి పెద్ద సైజు ఉంగరం కనిపించింది. అదేమీ అందం కోసమో.. ఆడంబరానికో పెట్టుకున్న రింగ్ మాత్రం కాదు. అది.. జాతకరిత్యా ధరించిన ఉంగరం. మరి, పీకేకు జాతకాల పిచ్చి ఎప్పటి నుంచి?ఇదంతా త్రివిక్రమ్ చలవే అంటున్నారు సన్నిహితులు. పవన్‌కు మిగతా అందరికంటే త్రివిక్రమ్ అంటే చాలా గురి. ఆయన చెబితే వింటారు. ఆయన చెబితే ఆలోచిస్తారు. ఆయన రాసిస్తే చదువుతారు. ఆయన దర్శకత్వం చేస్తే నటిస్తారు. పవన్‌కు బాగా ఇన్‌ఫ్లుయెన్స్ చేసే వారిలో ఈమధ్య త్రివిక్రమ్ అందరికంటే ముందున్నారు. భీమ్లా నాయక్ హిట్‌తో ఆ బంధం మరింత ధృఢమైంది. ఆ సమయంలోనే పవన్ జాతకాన్ని ఓ ప్రముఖ జ్యోతిష్యుడికి చూపించారట త్రివిక్రమ్ శ్రీనివాస్. ఆ ఆస్ట్రాలజిస్ట్.. పవన్ జాతకాన్ని పరిశీలించి.. దోషాలను సరి చేసే ప్రయత్నం చేశారని.. పగడపు ఉంగరం ధరిస్తే.. రాజకీయంగా కలిసొస్తుందని సూచించారని సమాచారం. ఇలా ఉంగరం పెట్టుకునేందుకు భీమ్లా నాయక్ మొదట్లో నిరాకరించినా.. త్రివిక్రమ్ పట్టుబట్టి మరీ.. ఉగరం పెట్టుకునేలా చేశారని అంటున్నారు. పగడం కనీసం 4 కారెట్ల బరువు ఉండాలనేది నిబంధన. అందుకే, ఆ రింగ్ అంత పెద్ద సైజులో ఉంది. పగడం అంత ఖరీదైనదేమీ కాదు. కేవలం అలంకరణ కోసమే అయితే.. ఏ డైమండ్ రింగో, జాతి రత్నమో పెట్టుకునేవారు పవన్. అంత పెద్ద పగడపు ఉంగరం కేవలం జాతక దోషాల నివారణకే ధరిస్తారని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. మరి, ఆ రింగ్.. జనసేనానిని ఏపీ రాజకీయాల్లో రింగ్ మాస్టర్‌ని చేస్తుందా? ఆ ఉంగరం జగన్‌రెడ్డి సర్కారును గింగిరాలు తిప్పుతుందా? పవన్‌ను గద్దె నెక్కిస్తుందా? ఉంగరంతో పీకే జాతకం ఎలా మారనుందో చూడాలి.....

## కర్నూలు నగరపాలక సంస్థ సిబ్బంది నిర్వాకం.

కర్నూలు, మార్చి 17,ఎవరైనా పన్నులు కట్టకపోతే ఒకటికి రెండుసార్లు చెల్లించాలని యజమానులకు చెబుతారు. ఎక్కువ ఫైన్ పడుతుందని హెచ్చరిస్తారు. ఈ క్రమంలో చెత్త పన్ను కట్టలేదని కర్నూలు నగరపాలక సిబ్బంది చేసిన నిర్వాకం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. పన్ను కట్టలేదని ఏకంగా దుకాణాల వద్దకు వెళ్లిన నగరపాలక సంస్థ సిబ్బంది.. దుకాణాల ముందు చెత్త వేసి వెళ్లిపోయారు. నగరంలోని కొండారెడ్డి బురుజు సమీపంలోని శ్రీనివాస క్లాత్ మార్కెట్ నుంచి అనంత కాంప్లెక్స్ వరకు చెత్త పన్ను వసూలు చేసేందుకు వార్డు సచివాలయ పారిశుద్ధ్య సిబ్బంది వెళ్లారు. ఆస్తి, నీటి పన్ను, దుకాణాలకు ట్రేడ్ లైసెన్సుల రుసుము చెల్లిస్తున్నామని దుకాణాదారులు చెప్పారు. మళ్లీ ఈ చెత్త పన్ను ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. ఈ సమాధానంలో సహనం కోల్పోయిన నగరపాలక సంస్థ సిబ్బంది.. నగర వ్యాప్తంగా సేకరించిన చెత్తను ట్రాక్టర్?లో తీసుకొచ్చి దుకాణాల ముందు పడేసి వెళ్లారు. ఈ ఘటనతో సంబంధిత దుకాణాల యజమానులు అవాక్కయ్యారు. పన్ను చెల్లించకపోతే ఇలా చేస్తారా అని అసహనం వ్యక్తం చేశారు.నెలకు రూ.200 చెత్తపన్ను కట్టలేమని దుకాణదారులు అంటున్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇలా చెత్త పన్ను వసూలు చేయడం లేదని, కేవలం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఇలాంటి విచిత్రమైన పన్నులు వసూలు చేస్తున్నారని వాపోయారు. సిబ్బంది తీరుతో చాలా అవమానంగా ఉందని దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేశారు. 4 నెలల పన్ను ఒకేసారి కట్టాలని తమపై ఒత్తిడి తెచ్చారని, దీనిపై సాయంత్రం మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడతామన్నా సిబ్బంది వినలేదని దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు చెత్త పన్ను కట్టకపోతే ఈ విధంగానే ఉంటుందని సిబ్బంది దుకాణ యజమానులతో చెప్పడం గమనార్హంఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నందుకు ప్రజల నుంచి వినియోగ రుసుములు వసూలు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనలకు అనుకూలంగా తీర్మానించిన పట్టణ స్థానిక సంస్థల్లో అమలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రుసుముల వసూళ్ల బాధ్యతను వార్డు సచివాలయ ఉద్యోగులకు అప్పగించారు. కొన్నిచోట్ల అన్ని వార్డులు/డివిజన్లలో, ఇంకొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా రుసుముల వసూళ్లకు సిద్ధమయ్యారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమంలో భాగంగా ఇళ్లు, వాణిజ్య సంస్థల్లో రోజూ చెత్త సేకరించినందుకు వినియోగ రుసుములు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీ పాలకవర్గాల్లో మొదట భిన్నాభిప్రాయాలు వచ్చాయి. ఆస్తి మూలధన విలువ ఆధారంగా పన్నులు విధించాలన్న నిర్ణయంపై ప్రజల్లో అప్పటికే ఆందోళన వ్యక్తం కావడంతో చెత్త సేకరణపై రుసుముల అంశాన్ని పాలకవర్గాలు పలు చోట్ల వాయిదా వేశాయి. ప్రతిపాదనలను ఆమోదించాల్సిందేనని ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు వెళ్లడంతో మొదట వ్యతిరేకించిన చోట మళ్లీ పాలకవర్గాలు సమావేశమై అనుకూలంగా తీర్మానించాయి.

## సారా మరణాలపై పొలిటికల్ హీట్

ఏలూరు, మార్చి 17,ఏపీలో సారా మరణాలు పొలిటికల్ హీట్ పెంచుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నాటుసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. జంగారెడ్డి గూడెంలో సారే లేదని ఓవైపు సీఎం చెబుతున్నా..మరోవైపు పోలీసులు సారా తయారీదారులపై విరుచుకు పడుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా( జంగారెడ్డిగూడెంలో సారా మరణాలు సంచలనం రేపుతున్నాయి.ఓవైపుఅక్కడసారాలేనేలేదనిసీఎంజగన్ ప్రకటిస్తున్నా.. మరోవైపు సారా తయారీదారులు, విక్రేతలపై ఉక్కుపాదం మోపుతున్నారు ఎక్సైజ్ పోలీసులు. జంగారెడ్డిగూడెంలో సారా తయారీ కేంద్రాలపై ఎస్ఈబీ అధికారులు విరుచుకు పడుతున్నారు. నాటుసారా తయారు చేస్తున్న 22 మందిని అరెస్టు చేశారు.వారి నుంచి 18 వేల300 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.వందల లీటర్లలో బెల్లంపానకాన్ని పారబోశారు. నాటుసారాతయారు చేస్తున్న వారిపై 10 కేసులు నమోదు చేశారు.జిల్లా వ్యాప్తంగాఇప్పటివరకు148 కేసులునమోదుచేసినట్లు చెబుతున్నారు పోలీసులు. జంగారెడ్డిగూడెంతోపాటు జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, పంగిడి గూడెంలో దాడులు చేశారు ఎస్ఈబీ అధికారులు. రాష్ట్రవ్యాప్తంగా నాటుసారా తయారీ కేంద్రాలపై ఉక్కుపాదం మోపుతున్న ఎక్సైజ్ అధికారులు.. నాలుగురోజుల్లోనే 1129 కేసులు నమోదు చేశారు. 677 మందిని అరెస్టు చేశారు. ఒక్క జంగారెడ్డి గూడెంలోనే పదుల సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సారా తయారీకి ఉపయోగించే 5 లక్షల 76 వేల 710 లీటర్ల బెల్లపు పానకాన్ని ధ్వంసం చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# గ్రేటర్ విశాఖలో కొత్త టౌన్ షిప్ లు

విశాఖపట్టణం, మార్చి 17,గ్రేటర్ విశాఖ నగరం పరిధిలో కొత్త టౌన్ షిప్పులు రానున్నాయ్. ఆరువేల ఎకరాల్లో లే అవుట్ల అభివృద్ధి బాధ్యతను వీఎంఆర్డీఏకి అప్పగించింది ప్రభుత్వం. లక్షా 83వేల కుటుంబాలకు లబ్ధి చేకూరే ఈ హౌసింగ్ ప్రాజెక్ట్ ను త్వరలోనే ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.జీవీఎంసీ పరిధిలో నివాస స్థలాల కోసం ఎదురు చూస్తున్న పట్టణ పేదలకు ఊరట లభించింది.భూముల పంపిణీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అభివృద్ధి పనులకు యంత్రాంగం రెడీ అవుతోంది. పది మండలాల పరిధిలో ఇప్పటికే సేకరించిన 6వే116ఎకరాల్లో లే అవుట్లు ఏర్పాటు కానున్నాయి. ఈ బాధ్యతను విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ చేపట్టనుంది. పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా అర్బన్ ఏ రియాలో ఒక్కో కుటుంబానికి 72గజాల్లో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.రెండేళ్ళ క్రితం జీవో నెంబర్ 72 విడుదల చేయగా అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అసైన్డ్ భూములను ప్రభుత్వం సేకరించేందుకు అవకాశం లేదన్న పిటిషన్లపై వాదనల తర్వాత కోర్టు వాటిని కొట్టి వేసింది. దీంతో లే అవుట్ల అభివృద్ధికి లైన్ క్లియర్ అయింది. లక్షా 83వేల మంది లబ్ధిదారులకు ఈ స్కీం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. త్వరలోనే ముఖ్య మంత్రి జగన్ వీటిని ప్రారంభిస్తారన్నారు మంత్రి అవంతి శ్రీనివాస్.అనకాపల్లి, భీమిలి, విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్‌తో పాటు గాజువాక ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ద్వారా ఆర్థికంగా బలోపేతం అవుతారు. హౌసింగ్ ప్రాజెక్ట్స్ ద్వారా పేదలకు ఉపాధితో పాటు కొత్త ప్రాంతాల అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఇప్పటికే కొత్త కొత్త గ్రామాలు పుట్టుకుని వస్తుండగా?. నగరం పరిధిలో టౌన్ షిప్పులు అభివృద్ధి చెందుతాయని అధికార వర్గాలు లెక్కలేస్తున్నాయి.

# కొలుకుంటున్న ఖజనా

విజయవాడ, మార్చి 17,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్రమంగా కోలుకుంటోంది. కరోనాతో ఏర్పడ్డ సంక్షోభం నుంచి ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2021?22లో రాష్ట్ర సొంత ఆదాయం పెరగడం దీనిని సూచిస్తోంది. ఆర్థిక మందగమనంతో 2019?20లో రాష్ట్ర ఆదాయం ఆశించిన స్థాయిలో రాలేదు. ఆ తర్వాత ఏడాది 2020?21లో కోవిడ్ లాక్‌డౌన్, ఆంక్షలతో రాష్ట్ర సొంత ఆదాయం భారీగా పడిపోయింది. ఈ సమయంలో పేద, మధ్య తరగతి వర్గాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా వారికి నేరుగా నగదు బదిలీ చేసింది. దీంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది.కోవిడ్ సంక్షోభం తగ్గుముఖం పట్టడం.. ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఈ ఆర్థిక ఏడాది 2021?22లో సవరించిన అంచనాల మేరకు రాష్ట్ర సొంత ఆదాయం రూ.73,690 కోట్లకు చేరుతుందని రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే విశ్లేషించింది. అయితే, 2019?20 ఆర్థిక ఏడాదిలో రాష్ట్ర సొంత ఆదాయం కేవలం రూ.57,601 కోట్లు రాగా ఆ మరుసటి సంవత్సరం 2020?21లో రూ.57,427 కోట్లు మాత్రమే వచ్చిందని పేర్కొంది. అంటే.. 2019?20లో వచ్చిన ఆదాయం కూడా 2020?21లో రాలేదు.ప్రధానంగా లాక్‌డౌన్‌లో రవాణా ఆంక్షల కారణంగా ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. 2021?22లో అమ్మకం పన్నుతో పాటు ఎస్‌జీఎస్‌టీ, రవాణా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రంగాలన్నింటిలో ఆదాయం పెరుగుదల నమోదైనట్లు సర్వే పేర్కొంది. అలాగే.. పన్నేతర ఆదాయం కూడా పెరుగుతున్నట్లు సర్వే వెల్లడించింది. 2019?20లో పన్నేతర ఆదాయం రూ.3,315 కోట్లు రాగా 2020?21లో రూ.3,395 కోట్లు వచ్చింది. 2021?22లో సవరించిన అంచనాల మేరకు రూ.5,451 కోట్లు వస్తుందని అంచనా వేసింది.

# ఒంటరి పోరు కలిసొచ్చేనా

విజయవాడ, మార్చి 17, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక స్పష్టత వచ్చింది. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్ ఒంటరిపోరుతో విపక్షాలను ఎదుర్కొనాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల మాదిరి కాదు. ఈసారి అన్ని జెండాలు ఏకమై ఒకే అజెండాతో ఎన్నికల బరిలోకి దిగనున్నాయి. జగన్ ను ఓడించడమే లక్ష్యమని చెబుతున్నాయి. ఈసారి ఎన్నికలు జగన్ కు అంత సులువు కాదు. పోటీ తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా టీడీపీ, జనసేన కాంబినేషన్ జగన్ మరోసారి విజయానికి గండికొట్టే అవకాశాలు లేకపోలేదు. అయితే ఈసారి కూడా జగన్ ఒంటరిగానే బరిలోకి దిగనున్నారు. జగన్ ఈసారి గతం కంటే మించిన ఆత్మవిశ్వాసంతో ఎన్నికల బరిలోకి దిగనున్నారు. గత ఎన్నికల్లో ఆర్థికంగా పెద్దగా బలంగా లేరు. సంస్థాగతంగా కూడా పార్టీ బలోపేతం కాలేదు. కేవలం తన పాదయాత్రతో 151 స్థానాలను జగన్ సాధించిపెట్టారు. అయితే ఈసారి సంస్థాగతంగా బలంగా ఉన్నారు. ఆర్థికంగా మరింత బలోపేతమయ్యారు. కానీ కొన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. జగన్ గత ఎన్నికల నాటికి ముఖ్యమంత్రిగా పనిచేయలేదు. అందుకే ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలకు ఆయన చేసిన విజ్ఞప్తి వర్క్ అవుట్ అయింది. అయితే ఈసారి అలా కాదు. ఆయన పాలనను జనం చూశారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయనకు పేరు పెట్టడానికి వీలులేదు. అదే సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే తాను హామీలను అమలు చేశారు. కానీ ఏపీలో అభివృద్ధి లేకపోవడమే వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఇబ్బందిగా మారనుంది. పొరుగు రాష్ట్రంలో.... కానీ కూటముల వల్ల ప్రభుత్వానికి పెద్దగా నష్టం జరగదని జగన్ భావిస్తున్నారు. 2018 ఎన్నికల్లో తెలంగాణలో ఏర్పాటయిన మహాకూటమికి ఎలాంటి ఫలితాలు ఎదురయ్యాయో చెప్పవలసిన అవసరం లేదు. అక్కడ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయనే మరోసారి కేసీఆర్ కు జనం ఓటేశారు. మహాకూటమిని పక్కన పెట్టారు. ఇప్పుడు కూడా ఏపీలో అదే జరుగుతుందని వైసీపీ అధినేత లెక్కలు వేస్తున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాటలను ప్రజలు విశ్వసించరని, వారి నిలకడలేని స్వభావం తనకు మరోసారి కలసి వస్తుందని జగన్ అంచనాలుగా ఉన్నాయి. ఏమో చెప్పలేం. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు.

# కువైట్ జిల్లాల్లో కడప వాసి సూసైడ్

కడప, మార్చి 17,కువైట్‌లో హత్య కేసులో జైలులో ఉన్న కడప వాసి వెంకటేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం సాయంత్రం కస్టడీలో ఉంచిన సెంట్రల్ జైలులో మంచానికి ఉరి వేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కడప వాసి వెంకటేష్ ఆర్దియా ప్రాంతంలో ముగ్గురు కువైట్ కుటుంబ సభ్యులను హత్య చేశాడన్న అభియోగంతో పోలీసులు కొన్ని రోజుల క్రితం అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అయితే.. వెంకటేష్ కుటుంబసభ్యుల విన్నపం మేరకు కువైట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులు.. అక్కడి పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నారు. వెంకటేష్ భార్య స్వాతి సైతం తన భర్తను అక్రమంగా కేసులో ఇరికించారని లక్కిరెడ్డి పోలీసులను ఆశ్రయించింది. దీంతో అధికారులు, రాజకీయ నాయకుల విన్నపంతో ఎంబసీ అధికారులు కువైట్ అధికారులను సంప్రదిస్తున్నారు. ఈ క్రమంలో నిన్న సాయంత్రం తనను కస్టడీలో ఉంచిన సెంట్రల్ జైలులోని రెండు వరుసల మంచానికి వస్త్రంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

# సుబ్బారావు గుప్తా పై కేసు

ఒంగోలు,మార్చి 17,ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత సుబ్బారావు గుప్తాపై అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. సుబ్బారావు గుప్తా తనను దూషించారని పోలీసులకు మేయర్ గంగాడ సుజాత ఫిర్యాదు చేశారు. మేయర్ ఫిర్యాదుతో సుబ్బారావుపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే తాను గతంలో కార్పొరేషన్ సిబ్బంది తొలగించిన పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం మేయర్ గంగాడ సుజాతను కలిసినట్లు సుబ్బారావు గుప్తా చెబుతున్నారు.ఒంగోలుకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త సోమిశెట్టి సుబ్బారావు గుప్తా డిసెంబర్‌లో మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సొంత పార్టీపైనే ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొంతమంది తీరుతో పార్టీ నష్టపోతోందని.. జనాలు వైఎస్సార్‌సీపీకి దూరమవుతున్నారని ఓపెన్ కామెంట్స్ చేశారు.ఆ తర్వాత సుబ్బారావు గుప్తా ఇంటిపై దాడి కలకలంరేపింది. ఆ మరుసటి రోజు గుప్తా ప్రాణ భయంతో గుంటూరులోని ఓలాడ్జిలోతలదాచుకున్నారు.ఒంగోలుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత సుభానీ సుబ్బారావుపై లాడ్జిలోనే దాడి చేశారు. ఆయన్ను మోకాళ్లపై కూర్చోబెట్టి క్షమాపణలు చెప్పించారు. ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దుమారం రేగింది. ఈ ఘటనపై పోలీసులు సుబానీని అరెస్టు చేసి స్టేషన్ బెయిల్‌పై వదిలేశారు. ఆ తర్వాత గుప్తా మంత్రి బాలినేనితో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ట్విస్ట్ ఇచ్చారు. ఈ వివాదం అంతటితో సమసిపోయిందని భావించారు.సుబ్బారావు గుప్తా ఆ తర్వాత కూడా దూకుడు కొనసాగించారు. సొంత పార్టీని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. తనకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తాను గొడవలకు దూరమని.. కాకపోతే తన కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. తనకు గన్‌మెన్‌లను కేటాయించాలన్నారు. ఆ తర్వాత సుబ్బారావు గుప్తా ఏకంగా ఢిల్లీలో ప్రత్యక్షమయ్యారు. ఓ ఫ్లెక్సీ చేతబట్టుకుని జంతర్‌మంతర్‌లో ప్రదర్శన చేశారు. గురువారంహస్తినలో ఈ ఆసక్తికర సన్నివేశం కనిపించింది. 'ఒంగోలులో నాపై,నా కుటుంబంపైదాడి చేసిన వారి నుంచి రక్షణ కల్పించండి. హోం మంత్రి అమిత్‌షా కాపాడండి.. నన్ను రక్షించండి' అని సుబ్బారావు గుప్తా విజ్ఞప్తి చేశారు. తనకు ప్రాణ రక్షణ కల్పించడంతోపాటు తన ఇంటిపై, లాడ్జిలో దాడి చేసిన వారిని..ఈ పనినిచేయించిన కఠినంగా శిక్షించాలనిసుబ్బారావు డిమాండ్ చేశారు. తర్వాత వైఎస్సార్‌సీపీ రెబల్ ఎంపీ రఘురామను కూడా సుబ్బారావు కలిశారు.. సోషల్ మీడియాలో ఆ ఫోటలు కూడా వైరల్ అయ్యాయి. ఇప్పుడు గుప్తా కేసుతో మరో వివాదంలో చిక్కుకున్నారు

# వంట నూనెల ధరలకు సర్కార్ బ్రేక్..!



విజయవాడ, మార్చి 17 ఎక్కడ ఏది జరిగినా.. దాని ప్రభావం మనపై పడే అవకాశం ఉందనే చర్చ సాగిందంటే చాలు.. వెంటనే బ్లాక్‌మార్కెట్ దారులు మేల్కొంటున్నారు.. మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి ప్రజలకు షాక్ ఇస్తున్నారు.. అయితే, సన్ ఫ్లవర్, పామాయిల్, వేరుశనగ నూనెలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే ఈ ధరల నియంత్రణకు మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద రైతు బజార్లో కొన్ని కౌంటర్లు పెట్టనున్నారు. మొబైల్ వాహనాల్లో కూడా ఆయిల్ విక్రయించనున్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా పంపిణీ చేయనున్నారు. దీంతో అధికధరల విక్రయానికి చెక్ పెట్టొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు కూడా చౌకధరల దుకాణాల్లో కొనాలని సూచించింది. ఇకపై నూనె వ్యాపారులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు. అక్రమంగా నిల్వ చేసే వారిపై కేసులు నమోదు చేసి వారి వద్ద ఉన్న స్టాకును స్వాధీనం చేసుకుని తక్కువ ధరకు విక్రయించనున్నారు. అంతేకాదు హోల్ సేల్ డీలర్లు, మిల్లర్లు, రిఫైనరీదారులు కేంద్రప్రభుత్వ వెబ్ పోర్టల్‌కు లోబడి స్టాక్ పరిమితిని పాటిస్తున్నారో లేదో తనిఖీలు చేయనున్నారు అధికారులు.రాష్ట్రస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతి రోజు సమావేశమై వంట నూనెల ధరలను సమీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న వంట నూనె ధరలకు బ్రేక్ వేసేందుకు వంట నూనెపై దిగుమతి సుంకాన్ని తగ్గించింది. అయినప్పటికీ కొంత మంది కావాలనే ధరలు పెంచి ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని గుర్తించి, ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలని ఆదేశాలు జారీ చేసింది. డీలర్ల వద్ద పాత స్టాక్ ఉంటే దాన్ని పాత ధరలకే అమ్మాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మార్కెటింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ప్రత్యేక కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ కమిటీ ఏప్రిల్ 15 వరకు ప్రతిరోజు వంట నూనె ధరలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ?అధికారులకు సూచనలు ఇవ్వనున్నారు.

# కేంద్ర పాలకుల మెడలు వంచి రాజ్యాంగ హక్కులను రక్షించు కొందాం

**ప్రజాసంఘాల జేఏసీ కార్య నిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్**

**ఈనెల 30 న జిల్లాలోని గొల్లపల్లిలో సదస్సు**



కోరుట్ల మార్చి 17 కేంద్ర పాలకుల మేడలు వంచి రాజ్యాంగ హక్కులను రక్షించుకోవడానికి దళిత బహుజన ప్రజాసంఘాలు చైతన్య వంతం కావాలని అందుకే ఈ నెల 30న జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర పంక్షన్ హాల్లో రాజ్యాంగ రక్షణ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జెఏసి కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్,బొంకురి సురేందర్ సన్నీ లు తెలిపారు. గురువారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు ఇబ్రహీంపట్నం సంఘ భవన్లో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేట భాస్కర్,సన్నీ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో రాజ్యాంగాన్ని, అందులోని రిజర్వేషన్లు నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా ప్రభుత్వ సంస్థలన్నింటిని ఒక్కొక్కటిగా ప్రవేటుపరం చేస్తున్నారని ఇటు రాష్ట్రంలో సైతం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలు, కుతంత్రాలకు అజ్యం పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సదస్సులు ఏర్పాటు చేసినట్లు వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిపిఎస్ జెఏసి కోరుట్ల డివిజన్ అధ్యక్షులు ముజీబుర్ రహమాన్, టిఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథాని లక్ష్మణ్, కోరుట్ల,గొల్లపల్లి,ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జాగర్ల రాజయ్య,చౌవులమద్ది వినోద్,బొమ్మెన గణేష్ నాయకులు శనిగారపు వినోద్, రాజయ్య, తెడ్డు నర్సయ్య,వొటారుకారి సాయన్న,రాజేందర్,వొల్లపు రాజేశ్వర్, బైరి రవిదాస్,చింతకుంట శంకర్, అంజయ్య,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు మత్కొనిదేల బ్రమరాంబిక మల్లికార్జున స్వామి తిరుణాల మహోత్సవ సందర్భంగా శుక్రవారం నాడు నందికొట్టుకురు శాసనసభ్యులు తొగుర్ ఆర్థర్ పెద్ద బండ లాగుడు పోటీలు ప్రారంభించారు.. కొణిదెల గ్రామ రైతు కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తిరునాళ్ల మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ఈరోజు ఉదయం శుక్రవారం 10 గంటలకు కొణిదెల గ్రామం చేరుకున్నారు.. ఎమ్మెల్యే ఆర్థర్ కు కొణిదెల గ్రామ సర్పంచి నవీన్. ఎంపిటిసి చందమామల సురేష్. కమిటీ పెద్దలు బాజాభజంత్రీలు. బాణసంచారలతో.. పూలవర్షంలో ఘన స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి రాష్ట్రస్థాయి పెద్ద బండలాగుడు పోటీలను శాసనసభ్యులు తొగుర్ ఆర్థర్ ఘనంగా ఆరంభించారు. ప్రోటోకాల్ ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నందికొట్కూరు అర్బన్ సీఐ నాగరాజ రావు. ఎస్ ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య శాసనసభ్యులు అంగరంగ వైభవంగా బండలాగుడు పోటీలు ప్రారంభించారు ఎమ్మెల్యే ఆర్థర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ . కొణిదెల గ్రామంలో ఈరోజు పండగ వాతావరణం గా చూడడం చాలా సంతోషకరమైన విషయం అని వారు అన్నారు. వృషభ రాజా బండ లాగుడు పోటీ లకు విచ్చేసినటువంటి రైతు కుటుంబ సభ్యులు అందరూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని రైతు కుటుంబంలో పుట్టి రైతు సంక్షేమం కొరకు కష్టపడే వారికే రైతున్న బాధలు తెలుసు.. కావున ఈరోజు చూస్తుంటే కొణిదెల గ్రామంలో ఉగాది పండుగ సంబరాలు చేస్తున్నట్టుగా కనిపిస్తుంది.కావున కొణిదెల గ్రామ ప్రజలు రైతులు ప్రతి ఒక్కరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కొణిదెల గ్రామ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని మనస్ఫూర్తిగా నందికొట్కూరు శాసనసభ్యులు తొగుర్ ఆర్థర్ తెలియజేశారు.

# ఈ నెల 19న జెడ్పి సర్వసభ్య సమావేశం

**జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి**

కడప, ఈ నెల 20న జరగాల్సిన జెడ్పి సర్వసభ్య సమావేశాన్ని.. అనివార్య కారణాల వల్లన ఈ నెల 19వ (శనివారం) తేదీన ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నట్లు.. జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి.. గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవ జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సర్వసభ్య సమావేశాన్ని.. ముందుగా నిర్ణయించిన ఈ నెల 20వ తేదీ (ఆదివారం) కి బదులు.. ఒక రోజు ముందుగా.. అంటే ఈనెల 19న (శనివారం) ఉదయం 8 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలోని జెడ్పి సమావేశ మందిరం నందు నిర్వహించనున్నట్లు తెలియజేయడమైనది. ఈ మార్పును గమనించి.. సభ్యులందరూ.. అభివృద్ధి చేయాల్సిన అంశాల ప్రతిపాదనలకు సంబంధించి సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి జిల్లాపరిషత్ సభ్యులతో పాటు.. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, నీటిపారుదల, గ్రామీణ, పట్టణ అభివృద్ధి, నీటి యాజమాన్య సంస్థ, గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థ, ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ సంకేమ శాఖలు, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్య, విద్య, వ్యవసాయ అనుబంధ శాఖలు, ప్రణాళిక శాఖలు, అనుబంధ శాఖల అధికారులు, తదితర శాఖల అధికారులు అభివృద్ధి ప్రగతి నివేదికలతో .. తప్పనిసరిగా హాజరు కావాలని జెడ్పి సీఈవో ఆ ప్రకటనలో తెలిపారు.

# కర్నూలు మునిసిపల్ సిబ్బంది నిర్వాకం

**దుకాణాలముందు చెత్త డంపు**

కర్నూలు చెత్త పన్ను కట్టలేదంటూ షాపుల ముందు మున్సిపల్ అధికారులు చెత్త డంప్ వేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. మున్సిపల్ అధికారుల తీరుపై షాపుల యజమానులు మండిపడుతున్నారు. కర్నూలులోని అనంత కాంప్లెక్స్ ఎదురుగా మున్సిపల్ సిబ్బంది చెత్తను డంప్ చేశారు.కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది నిర్వాకం అందరినీ షాక్‌కు గురిచేసింది. చెత్త పన్ను కట్టలేదని షాపుల ముందు చెత్త వేశారు. నగరపాలక సంస్థ సిబ్బంది చేసిన పనికి దుకాణాదారులు అందరూ విస్తుపోయారు. ఇప్పటికే ఆస్తి, నీటి పన్నుతో పాటు దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌ల రుసుం చెల్లిస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలోనూ చెత్త పన్ను వసూలు చేయడం లేదని షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు 200 చెత్త పన్ను కట్టలేమని అంటున్నారు. చెత్త పన్ను విషయంలో సీఎం జగన్ జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.

# కల్తీ సారా బాధితులకు పరామర్శించిన టీడీపీ నేతలు

ఏలూరు కల్తీ సారా బాధితులను పరామర్శించేందుకు వస్తున్నారన్న నేపథ్యంతో ఐసీయూలో ఉన్న బాధితులను జనరల్ వార్డ్ లో షిఫ్ట్ చేయకుండా ఆసుపత్రి అధికారులు వారిని డిశ్చార్జ్ చేసారని టీడీపీ నేతలు ఆరోపించారు. ఏలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణ ( చంటి ) మాట్లాడుతూ ట్రీట్మెంట్ పూర్తి కాకుండా బాధితులను డిశ్చార్జ్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కల్తీ సారా వలన ఎంతమంది బాధితులు చనిపోయారు ఆరోగ్య శాఖ మంత్రి నివేదిక ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల నుండి అమ్మే మద్యం లో కూడా కల్తీ జరుగుతుంది. మద్యం వలన కూడా ఏదైనా జరిగితే ప్రజలకు ఏం సమాధానం చెబుతారు. ప్రభుత్వం అమ్మే మద్యాన్ని కూడా టెస్టింగ్ చేసి నివేదిక ఇవ్వాలని అన్నారు.

మోతుగూడెంలో కరోనా టీకా మొదటిదశ

# వెల్లివిరిసిన అభిమానం

**అప్పు జన్మదిన వేడుకలు అభిమానులు సందడి**

కౌతాళం విల్లు విరిసిన అభిమానం పునీత్ రాజకుమార్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రం లో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా శ్రీను ఎలక్ట్రానిక్ షాపులో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు శ్రీను, ఫరూక్ మాట్లాడుతూ అప్పు సార్ సినిమా జీవితంలో ఒక హీరోగా వెలిగారని కానీ నిజ జీవితంలో భగవంతుడు అయ్యారని ఆయన మంచి మనసుకు జోహార్లు అని భగవంతుడు ఆయన్ని తీసుకుని చాల తప్పు చేశారని భావోద్వేగంనాకు గురయ్యమని ఆవేదన వ్యక్తంచేశారు.ఆయన మరణం దేశ వ్యాప్తంగా సినీ అభిమానులు ప్రజలు కంటానిరు పెట్టించిందని ఒక నటుడు గా కాకుండా ప్రజల్లో గుండెల్లో దేవుడు చిరస్మరణీయంగా మరిన వ్యక్తి మన పునీత్ రాజకుమార్ అని.ఆయన సేవలు మరవలేనివి 45 పాఠశాలలు,16 వృద్ధ ఆశ్రమ లు 1800 మంది విద్యార్థులకు విద్యను అందించారు. ఆయన మరణం రెండు జీవితలకు కళ్ళ ను అందించిన మహనీయులు అప్పు సార్ అని స్వర్గం లో అతనికి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, ఐ టీడీపీ అధ్యక్షుడు సల్మాన్ వెటర్నరీ కింగ్,ముక్తర్ బాష, ఉమేష్, గొట్టయ్య, బజాజ్ షోరూమ్ ఓనర్ వీర రెడ్డి మరియు ఎలక్ట్రానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతలో మారని కాకీల తీరు.

**తెల్లకాగితాలపై సంతకాలు..**

అనంతపురం,మార్చి 17, అనంతపురం జిల్లా చెన్నేకొత్తపల్లి పోలీసులు మరోసారి వివాదస్పదమయ్యారు. ఇటీవల ఇంటి పునాదికి మట్టిని తరలించే విషయంలో ఇరుకుటుంబాల మధ్య తలెత్తిన ఘర్షణలో టీడీపీ సానుభూతిపరుడి వెంకటరాముడిపై ఎస్ఐ కొట్టారని ఆరోపణలు వచ్చాయి. స్థానికంగా ఉన్న వైసీపీ కార్యకర్త నరసింహులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంకటరాముడిని ఎస్ఎ విచక్షణారహితంగా కొట్టారని.. దెబ్బలకు తాళలేక కాళ్లు పట్టుకుంటా వదిలేయండి అని వేడుకున్నా ఎస్ఐ వినలేదని అప్పట్లో బాధితుడు కన్నీరుమున్నీరయ్యాడు. ఆ సమయంలో బాధితున్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం అక్కడి నుంచి పంపేయడం.. తర్వాత బాధితున్ని మాజీ మంత్రి పరిటాల సునీత చొరవతో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించడం జరిగాయి. ఈ ఘటనపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా మానవ హక్కుల కమిషన్ స్పందించి సుమోటోగా తీసుకుంది.అడిషనల్ ఎస్పీతో విచారణ చేయించి ఏప్రిల్ 6వ తేదీన నివేదిక సమర్పించాలని ఎస్పీని కమిషన్ చైర్మన్ సీతారామమూర్తి, జ్యుడీషియల్ సభ్యుడు దండే సుబ్రమణ్యం ఆదేశించారు. చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లె నరసింహులుతో పాటు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్ఐ, స్టేషన్ ఆఫీసర్, ధర్మవరం డీఎస్పీ, జిల్లా ఎస్పీలకు కమిషన్ నోటీసులు ఇచ్చిందిఈ ఘటన నేపథ్యంలో పోలీసులు ఇవాళ వెంకట్రాముడితో పాటు అతని కుమారులను స్టేషన్ కు పిలిచి. ఖాళీ పేపర్లపై సంతకాలు చేయించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. అయితే అమాయకులైనా వెంకట్రాముడితో పాటు అతని కుమారులతో సంతకాలు ఎందుకు చేయించుకున్నారని ప్రశ్నించగా.. మేమేమి మీ ఆస్తులు రాయించుకోలేదంటూ అక్కడున్న కానిస్టేబుళ్లు సమాధానం ఇచ్చిన వీడియో వైరల్ గా మారడంతో ఉన్నతాధికారులు విచారమ చేస్తున్నట్టు సమాచారం.

# విశాఖ కేజీహెచ్లో పసికందు మాయం.

విశాఖపట్టణం, మార్చి 17, విశాఖ కేజీహెచ్లో పసికందు అదృశ్యం కలకలం రేపుతోంది. గుర్తు తెలియని మహిళలు.. నాలుగు రోజుల ఆడ శిశువును అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సిసి కెమెరాలో శిశువును ఓ మహిళ ఎట్టుకేక్తున్నట్టు రికార్డయింది. ఆసుపత్రి సిబ్బందితో పాటు శిశువు తల్లి, బందువులను పోలీసులు విచారిస్తున్నారు. విశాఖ జిల్లా పద్మనాభం మండలం, రేవిడి రౌతులపాలెం గ్రామానికి చెందిన మజ్జి అప్పయ్యమ్మ కేజీహెచ్ లోని గైనిక్ వార్డులో ఈనెల 11న చేరింది. ఈనెల 13న పాపకు జన్మనిచ్చింది. సిజేరియన్ కావడంతో తల్లికి వైద్య సేవలందిస్తున్నారు. అయితే.. మొన్న సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో గుర్తు తెలియని మహిళలిద్దరూ ఆ వార్డులోకి వెళ్లి పసికందును తీసుకుని అక్కడి నుండి పరార్ అయ్యారు. ఆ సమయంలో పసికందు అమ్మమ్మ అక్కడే ఉన్నారు.కెజిహెచ్ సిబ్బంది. అనుకొని పసికందును ఆ మహిళలిద్దరికీ ఇచ్చినట్టు చెబుతొంది ఆ మహిళ. సమయం దాటుతున్న ఆ మహిళలు, పాపను తీసుకుని రాకపోవడంతో పసికందు తల్లి కంగారు పడింది. దీంతో వార్డులోని సిబ్బంది అక్కడికి చేరుకుని తల్లితో మాట్లాడారు. పసికందు అపహరణకు గురైనట్టు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారుపోలీసులు అక్కడకు చేరుకుని గైనిక్ గేటు ఎదురుగా ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ని పరిశీలించారు. గుర్తు తెలియని మహిళ, పసికందును తీసుకొని వేగంగా నడుచుకుంటూ వార్డు లోపలినుండి బయటకు పారిపోయినట్టు రికార్డాయింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు అక్కడి ఆటో స్టాండ్ లో విచారించగా ఇద్దరు మహిళలు పసికందును తీసుకొని ఆటోలో గురుద్వారా చేరుకొని విజయ డయాగ్నస్టిక్ బస్టాప్ వద్ద దిగినట్టు తెలుసుకున్నారు.

# కేజీహెచ్ లో శిశువు అపహరణ

విశాఖపట్నం విశాఖలో పసికందు కిడ్నాప్ కలకలం రేపింది.కేజీహెచ్ గైనిక్ వార్డ్ లో రోజు లు నిండిన ఆడ శిశువును గుర్తు తెలి యని మహిళ అపహరించింది.దింతో ఆందోళన చెందుతున్న బంధువులు, తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు.బిడ్డను ఎత్తు కెళ్ళిన మహిళలు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## సీపీఎం పట్టణ కార్యదర్శిగా నక్కి శ్రీకాంత్ ఎన్నిక

డోన్ మార్చి 17 ( విభారె) :పట్టణ సీపీఎం కార్యదర్శిగా నక్కి శ్రీకాంత్ ఎన్నుకున్నారు, క్రిష్ణగిరి మండలం కటారు కొండ గ్రామంలో జన్మించినటువంటి నక్కి శ్రీకాంత్ అక్కడ జరుగుతున్న పెత్తన్ దారి విధానాలకు వ్యతిరేకంగా వారి పూర్వీకులు కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో పోరాడి ఆ గ్రామంలోని ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రం తీసుకొచ్చినట్టు వంటి కుటుంబంలో పుట్టినటువంటి నక్కి శ్రీకాంత్ చిన్న వయసులోనే యువజన సమైక్య పనిచేస్తూ పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యం కోసం పట్టణంలోని ప్రజల సమస్యల కోసం ప్రజలకు సొంత స్థలాల కోసం నాలుగు రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి పట్టాలు సాధించాడు పట్టాలు సాధించినటువంటి పోరాటంలో శ్రీకాంత్ పాత్ర కీలక మని అన్నారు అంతేకాక 17




సంవత్సరాలుగా నిత్యం పట్టణ ప్రజల సమస్యల కోసం పట్టణంలోని తాగునీరు, పారిశుధ్య, సిసి రోడ్లు, కాలువలు, ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించారు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ వైద్య విధానంలో మార్పు రావాలని పోరాటాలు నిర్వహించి డోన్ ప్రభుత్వ వైద్యశాల సౌకర్యాలు కల్పించడంలో కీలకమని అని వారు తెలిపారు, పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అనేక రూపాలలో పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలలో మమేకమై పోరాటాలు చేస్తున్న శ్రీకాంత్ పోరాటాలను గుర్తించినటువంటి సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం నూతనంగా పట్టణ కార్యదర్శి గా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని వారు తెలిపారు

## కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయండి




నంద్యాల మార్చి 17 ( విభారె) :- నంద్యాల పట్టణంలో గురువారం నాడు ఓ ప్రకటనలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ మార్చి 22 న చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఉపాధి పని లో రెండు పూటల పని రద్దు చేయాలని. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరించాలని. అన్ని గ్రామాలలో అందరికీ పని కల్పించాలని . పెండింగ్ వేతనాలు చెల్లిం చాలని చలో విజయవాడ మహాధర్నా కు కదలిరావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బరాయుడు పిలుపునిచ్చారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ నెంబర్ 17000(31) రద్దు చేయాలి. ఉపాధి హామీ లో రెండు పూటల పని రద్దు చేయాలని సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి టెక్నికల్ అసిస్టెంట్ ధ్రువీకరణ పత్రం రద్దు చేయాలని. 30 రోజుల పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు టెంటు ఇవ్వాలని. బకాయి వేతనాలు ఇచ్చేటప్పుడు వడ్డీతో కలిపి ఇవ్వాలని. నగర పంచాయతీ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో కలిపిన గ్రామాలలో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని. కుటుంబానికి 200 రోజులు పని రోజుకు 600 వేతనం ఇవ్వాలని. పని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న వారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని పట్టణాల్లో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని తదితర అంశాలపై విజయవాడ లో చర్చించేందుకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## ఉపాధి బిల్లులు పెండింగ్ తో 56 మంది ఆత్మహత్యలు

### వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలి లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తాం

### గత ప్రభుత్వం హయాంలో పనుల నిధులు బదలాయింపు చేసుకోవడం సిగ్గుచేటు

బద్వేలు మార్చి 17 ( విభారె), మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల కోసం టీడీపీ కార్యకర్తలు ఇబ్బంది పడకూడదని పెండింగ్ నిధులు మంజూరుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిజిల్లాలో మాజీ ఉపాధి హామీ రాష్ట్ర సభ్యులు పోతుగంటి పీరయ్య పర్యటిస్తున్న నేపేద్యంలో 17 గురువారం బద్వేలు టీడీపీ పట్టణ అధ్యక్షుడు,మాజీ సర్పంచులు కలసి నియోజకవర్గంలోని ఐదు మండలాల ఉపాధి హామీ పనుల,నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా బద్వేలు పట్టణ అధ్యక్షుడు జి. వెంగళ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారం లోకి వచ్చి మూడేళ్ళు అవుతున్నా ఉపాధిహామీ పనులు,నీరు చెట్టు పనులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారుకడపజిల్లాలో పులివెందుల, పుంగనూరు వైసీపీ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లో పెండింగ్ బిల్లులు చెల్లించుకున్నారని మండిపడ్డారురాష్ట్ర ఉపాధి హామీ మాజీ సభ్యులు పోతుగంటి పీరయ్య మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు చేసి బిల్లులు రాక రాష్ట్ర వ్యాప్తంగా 56 మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని,ప్రభుత్వం కక్ష్య సాధింపుతో వేధిస్తున్నారని అన్నారు. మళ్ళీ ఎవరయినా ఆత్మహత్యలు చేసుకుంటే పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టంచేశారురాష్ట్ర వ్యాప్తంగా నీరు చెట్టు పనుల పెండింగ్ బిల్లులు 2500 కోట్లు,ఉపాధి హామీ బిల్లులు 750 కోట్లు ఉ ఒదన్నారు కేంద్రం దాదాపు 1800 కోట్ల రూపాయలు రాష్ట్రానికి పంపిస్తే,ముఖ్యమంత్రి ఇతరత్రా శాఖలకు బాదలాయించుకున్నారన్నారు



## బండలాగుడు పోటీలను ప్రారంభించిన... ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు మార్చి 17 ( విభారె) మత్కొణిదేల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి తిరుణాల మహోత్సవ సందర్భంగా శుక్రవారం నాడు నందికొట్కుకురు శాసనసభ్యులు తొగుర్ ఆర్థర్ పెద్ద బండ లాగుడు పోటీలు ప్రారంభించారు.. కొణిదెల గ్రామ రైతు కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తిరునాళ్ల మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ఈరోజు ఉదయం శుక్రవారం 10 గంటలకు కొణిదెల గ్రామం చేరుకున్నారు.. ఎమ్మెల్యే ఆర్థర్ కు కొణిదెల గ్రామ సర్పంచి నవీన్. ఎంపిటిసి చందమామల సురేష్. కమిటీ పెద్దలు బాజాభజంత్రీలు. బాణసంచారలతో.. పూలవర్షంలొ ఘన స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి రాష్ట్రస్థాయి పెద్ద బండలాగుడు పోటీలను శాసనసభ్యులు తొగుర్ ఆర్థర్ ఘనంగా ఆరంభించారు. ప్రోటోకాల్ ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నందికొట్కూరు అర్బన్ సీఐ నాగరాజ రావు. ఎస్ ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య శాసనసభ్యులు అంగరంగ వైభవంగా బండలాగుడు పోటీలు ప్రారంభించారు ఎమ్మెల్యే ఆర్థర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ . కొణిదెల గ్రామంలో ఈరోజు పండగ వాతావరణం గా చూడడం చాలా సంతోషకరమైన విషయం అని వారు అన్నారు. వృషభ రాజా బండ లాగుడు పోటీ లకు విచ్చేసినటువంటి రైతు కుటుంబ సభ్యులు అందరూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని రైతు కుటుంబంలో పుట్టి రైతు సంక్షేమం కొరకు కష్టపడే వారికే రైతన్న బాధలు తెలుసు.. కావున ఈరోజు చూస్తుంటే కొణిదెల గ్రామంలో ఉగాది పండుగ సంబరాలు చేస్తున్నట్టుగా కనిపిస్తుంది.కావున కొణిదెల గ్రామ ప్రజలు రైతులు ప్రతి ఒక్కరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కొణిదెల గ్రామ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని మనస్ఫూర్తిగా నందికొట్కూరు శాసనసభ్యులు తొగుర్ ఆర్థర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందమామ బాలస్వామి. గంగి రెడ్డి గారి రమాదేవి. తమ్మడపల్లి విక్టర్. నాగటూరు సుధాకర్ రెడ్డి.దేవాలయ గ్రామ రైతు కమిటీ పెద్దలు. వడ్డే పోలీస్ రంగస్వామి. సాలే మహేశ్వర. సర్పంచ్ నవీన్. ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి. ఎం పి టి సి చందమాల సురేష్. కట్టమంచి జనార్దన్ రెడ్డి. యస్ కిరణ్ బాబు. తెలుగు పుట్ట పుల్లయ్య. శంకు బీడీ బోయ నరసింహ. సాలే బాలు.బొయ లింగన్న. కొంగర దావీదు. మాల శ్రీనివాసులు. మా దారి కుర్వ గోపాల్.బేస్త రాజు. కొంగర అయ్యన్న. దాసరి రాజు. గోవుల నాగ శేషులు. వెంకటేశ్వర్లు గౌడ్. ఈజేశ్వర్ రావు. పుట్ట చిన్నయ్య. మాల గోపాల్. తెలుగు శ్రీశైలం శ్రీను. పాంణ్యం భాస్కర్. పాల రాజు. తలారి ముగేన్న. ఎవ్వరం నాగ శేషులు.పుట్ట కృష్ణయ్య. పుట్ట చేపల నరసింహా. తెలుగు బాలీశ్వరి. చల్ల నాగిరెడ్డి.

## స్త్రీ శక్తి భవనంలో మహిళ దినోత్సవం

### ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కి సన్మానం

గోకవరం, మార్చి 17 ( విభారె) గోకవరం స్త్రీశక్తి భవనంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు తుర్రం సత్యవతి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.. అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా పలువురు ప్రసంగించారు.. అనంతరం అధికారులను, ప్రజా ప్రతినిధులను సన్మానించారు.. ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు దంపతులను, ఎంపీడీవో కిషోర్ కుమార్ ని, ఏరియా కో ఆర్డినేటర్ పద్మావతి, ఏపీఎం సునీతలకు పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు..మెమెంటోలు ఇచ్చారు.

## మధ్యాహ్నం భోజనం సక్రమంగా పెట్టండని అడిగితే కాలితో తంతారా...

### ఎంఆర్ఓ కార్యాలయం ముందు విద్యార్థులతో :- విద్యార్థి సంఘాలు ధర్నా



. ఎమ్మిగనూరు మార్చి 17 ( విభారె పట్టణం లో ఉన్న జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల సొగనూరు రోడ్ నందు ఉన్న స్కూల్ నందు మధ్యాహ్న భోజనం సక్రమంగా పెట్టండి అన్నందుకు విద్యార్థులను హెచ్ఎం మద్దయ్య కాలితో తన్నడం కరెక్ట్ కాదని ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజయేంద్ర, పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర బాబు, యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఉదయ్, పి డి ఎస్ యు నాయకులు రాజేష్, సురేష్ వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు స్వచ్ఛందంగా వచ్చిన విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కు సంబంధించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తే ప్రభుత్వ పాఠశాల నందు సక్రమంగా భోజనం పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని గుడ్లు, చిక్కి ప్రభుత్వం పాఠశాలలకు సరఫరా చేస్తే విద్యార్థులకు మాత్రం గుడ్లు, చిక్కి విద్యార్థులకు పంపిణీ చేయకుండా గజ్జి పట్టిన విద్యార్థులకు పెట్టడం సరి కాదని వారన్నారు. కావున హెచ్ఎం మద్దయ్య పైన విచారణ చేయాలని డిప్యూటీ తహసీల్దార్ రమాదేవి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబాయి అబ్బాయి మల్టీ స్టారర్!!





టాలీవుడ్ లో మళ్లీ మల్టీ స్టారర్ సినిమాల సందడి మొదలు అయ్యింది. ఒకప్పుడు రెగ్యులర్ గా వచ్చిన మల్టీస్టారర్ సినిమాలు ఈ మధ్య కాలంలో చాలా అరుదుగా రావడం మనం చూస్తున్నాం. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్ఆర్ఆర్ సినిమా రెండు దశాబ్దాల కాలం తర్వాత రాబోతున్న అతి పెద్ద మల్టీ స్టారర్ మూవీ అంటూ చర్చ జరుగుతోంది. ఇక ఫ్యామిలీ మల్టీస్టారర్ సినిమాలు కూడా జనాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.కొన్ని సంవత్సరాల క్రితం వచ్చిన అక్కినేని వారి మనం సినిమా ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలో కంటెంట్ కంటే కూడా స్టార్ కాస్టింగ్ వల్ల మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అంటూ ప్రతి ఒక్కరు నమ్ముతుంటారు. అక్కినేని ఫ్యామిలీ హీరోలు ముగ్గురూ కలిసి నటించడం వల్ల ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఇప్పుడు అదే తరహాలో ఫ్యామిలీ మల్టీస్టారర్ సినిమాలు రావాలని కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా నందమూరి ఫ్యామిలీ నుండి బాబాయ్ అబ్బాయి సినిమా వస్తుందని చాలా ఏళ్లుగా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎన్టీఆర్ బాలయ్య సినిమా రావడం అనేది సాధ్యమయ్యే విషయం కాదు కానీ.. నందమూరి కళ్యాణ్ రామ్ మరియు బాలకృష్ణ లేదా ఎన్టీఆర్ మరియు కళ్యాణ్ రామ్ ల కాంబోలో సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.ఇప్పుడు ఆ మల్టీ స్టారర్ ని అనిల్ రావిపూడి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇప్పటికే బాలకృష్ణ తో సినిమా చేసేందుకు అనిల్ రావిపూడి కథను సిద్ధం చేస్తున్నాడు. ఎఫ్ 3 సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే బాలకృష్ణ హీరోగా సినిమా ను అనిల్ రావిపూడి మొదలు పెట్టాల్సి ఉంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో నందమూరి కళ్యాణ్ రామ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు.బాలకృష్ణ మరియు కళ్యాణ్ రామ్ ల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆ సంబంధం తోనే బాలకృష్ణ సినిమాలో నటించేందుకు ఓకే చెప్పాడు అనే టాక్ వినిపిస్తోంది. కళ్యాణ్ రామ్ కు చివరిసారిగా వచ్చిన సక్సెస్ మూవీ పటాస్. ఆ సినిమాకు దర్శకత్వం అనిల్ రావిపూడి చేసిన విషయం తెలిసిందే. అందుకే మరోసారి ఆయనతో సినిమా చేసేందుకు కళ్యాణ్ రామ్ ఓకే చెప్పాడని సమాచారం.మొత్తానికి ఈ మల్టీ స్టారర్ సినిమా ప్రచారం నందమూరి అభిమానులతో పాటు ప్రతి ఒక్కరిలో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మల్టీ స్టారర్ మూవీ ఎంత వరకు నిజం అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాలి. బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. అఖండ విజయం తర్వాత బాలయ్య సినిమాలపై అనూహ్యంగా జనాల్లో ఆసక్తి పెరిగింది. కనుక సినిమాల ఎంపిక విషయంలో బాలయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలుస్తోంది.

## మొత్తానికి 'కశ్మీర్ ఫైల్స్' వివాదానికి తెరదించేశాడే!

కొన్ని సినిమాలు చూసినప్పుడు వాస్తవ సంఘటనలకు చాలా దగ్గరగా అనిపిస్తాయి. మరికొన్ని సినిమాలు వాస్తవ సంఘటనలలో నుంచే పుడతాయి. ఒక కథ కల్పనలో నుంచి పుడితే .. ఆ కథను సినిమాగా చేస్తున్నప్పుడు ఎలాంటి అభ్యంతరాలు ఎదురుకావు. కానీ అదే కథను వాస్తవంలో నుంచి తీసుకుంటున్నప్పుడు కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. అలాంటివాటిని స్వీకరించడానికి సిద్ధపడే రంగంలోకి దిగవలసి ఉంటుంది.అలా ఒక వాస్తవ సంఘటన ఆధారంగా




రూపొందిన సినిమానే 'కశ్మీర్ ఫైల్స్'. అనుపమ్ ఖేర్ .. మిథున్ చక్రవర్తి .. పల్లవి జోషి ప్రధానమైన పాత్రలను పోషించారు. తేజ్ నారాయణ్ అగర్వాల్ - అభిషేక్ అగర్వాల్ నిర్మించిన ఈ సినిమాలో దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి - పల్లవి జోషి కూడా నిర్మాణ భాగస్వాములుగా ఉన్నారు. ఈ సినిమా ఈ నెల 11వ తేదీన విడుదలైంది. బడ్జెట్ పరంగా చూసుకుంటే ఇది చాలా చిన్న సినిమా. కానీ ఇప్పుడు ఈ సినిమాను చూడటానికి ముంబై లోని థియేటర్స్ సరిపోవడం లేదు. అందువల్లనే థియేటర్స్ సంఖ్య పెంచుకుంటూ వెళుతున్నారు. ఒక వైపున 'రాధేశ్యామ్' భారీస్థాయిలో థియేటర్లను ఆక్రమించగా ఆ థియేటర్లను తన స్వాధీనంలోకి తీసుకుంటున్న సినిమాగా 'కశ్మీర్ ఫైల్స్ కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ కోసం 'కపిల్ శర్మ'ను అడిగితే ఆయన తన టాక్ షోలో ఈ సినిమా టీమ్ ఎంట్రీకి ఒప్పుకోలేదని దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి విమర్శించాడు. ఆయన అలా నో చెప్పడానికి కారణం తమ సినిమాలో స్టార్స్ ఎవరూ లేకపోవడమేనని ఆరోపించాడు. దాంతో ఇంతమంచి సామాజిక సందేశం కలిగిన సినిమా ప్రమోషన్స్ కి సహకరించారా? అంటూ నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. రాన్రాను ఈ గొడవ పెద్దదవుతూ వెళుతుండటంతో అనుపమ్ ఖేర్ జోక్యం చేసుకున్నారు.కపిల్ శర్మ టాక్ షోలో 'కశ్మీర్ ఫైల్స్' సినిమా టీమ్ కనిపించకపోవడం వెనుక ఎలాంటి రాజకీయాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్ కోసం తనని కపిల్ శర్మ ఆహ్వానించారని అన్నారు. అయితే ఈ సినిమాలో టచ్ చేసిన పాయింట్ చాలా సున్నితమైనది. అలాంటి విషయాలను ఇలాంటి వేదికలపై మాట్లాడటం కరెక్ట్ కాదు. పైగా సినిమా చాలా సీరియస్ గా సాగుతుంది .. దాని గురించి కామెడీ షోలో మాట్లాడటం కూడా కరెక్ట్ కాదు. అందువల్లనే తాను వెళ్లలేదని చెబుతూ ఈ వివాదానికి తెరదించేశారు.

## ప్రభాస్ స్పందనతో 'సలార్' రిలీజ్ పై అనుమానాలు



కన్నడ చిత్రం కేజీఎఫ్ తో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా సలార్ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. శృతి హాసన్ హీరోయిన్ గా ఈ సినిమాలో నటిస్తోంది.కేజీఎఫ్ ను నిర్మించిన కన్నడ నిర్మాణ సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా ను ప్రారంభించిన సమయంలో 2022 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని ప్రకటించారు.2022 సంక్రాంతి పోయింది.. 2023 సంక్రాంతి కైన ఈ సినిమా వస్తుందా లేదా అనే అనుమానాలు మొదలయ్యాయి. 2022 సంవత్సరం చివరి వరకు ఈ సినిమా విడుదల అవుతుందేమో అని ఎదురు చూసిన అభిమానులకు నిరాశ తప్పడం లేదు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల తేదీ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.. కానీ ఈ ఏడాది విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సభ్యులు ఆసక్తిగా లేరేమో అనిపిస్తుంది.షూటింగ్ దాదాపుగా సగం వరకు పూర్తి అయిందని యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. కానీ సినిమా రెండు పార్టులుగా మార్చే విషయమై చర్చలు జరుగుతున్నాయి. ఆ కారణంగా షూటింగ్ చాలా బ్యాలెన్స్ ఉంటుంది అనే చర్చ మొదలైంది. సినిమా ప్రమోషన్ లో భాగంగా ప్రభాస్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ విషయమై స్పందించేందుకు నిరాకరించారు.ప్రభాస్ సలార్ రెండు పార్ట్ లపై స్పందించేందుకు నిరాకరించారు. దాంతో ఎవరికి తోచిన విధంగా వారు ఊహించేసుకుంటున్నారు. కే జి ఎఫ్ ని ఎలా అయితే రెండు పార్టులుగా తీసుకొచ్చాడో దర్శకుడు ప్రశాంత్ నీల్ అదే విధంగా సలార్ ను కూడా రెండు పార్టులుగా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని బలంగా ప్రభాస్ అభిమానులు నమ్ముతున్నారు.పుష్ప రెండు పార్ట్ లు వచ్చి సక్సెస్ అయినట్లు సలార్ రెండు పార్ట్ లుగా వస్తే సక్సెస్ అవుతుందని అనిపిస్తుంది. రెండు పార్టులుగా విడుదల చేయాలి అంటే మళ్లీ స్క్రీన్ ప్లే విషయంలో మార్పులు చేయాల్సి ఉ ంటుంది. కనుక షూటింగ్ మరియు ఇతర వ్యవహారాల విషయంలో ఆలస్యం జరిగే అవకాశం ఉంది. అందుకే ఈ ఏడాది సినిమా రాకపోవచ్చు అంటూ ప్రభాస్ అభిమానులతో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు నమ్ముతున్నారు.ఈ ఏడాదిలో ఇప్పటికే రాధేశ్యామ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ప్రభాస్ త్వరలో మారుతి దర్శకత్వంలో ఒక సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. దాంతో ఈ ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు ప్రభాస్ వచ్చినట్లు అవుతుంది.వచ్చే ఏడాది సలార్ మరియు ఆదిపురుష్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు ప్రభాస్ వస్తాడని సమాచారం అందుతోంది. ప్రాజెక్ట్ కే సినిమా 2024 లో విడుదలయ్యే అవకాశం ఉంది. స్పిరిట్ సినిమా విడుదలకు 2025 వరకు సమయం పట్టినా ఆశ్చర్యంలేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

## ఆప్ కీలక నిర్ణయం.. రాజ్యసభ ఎంపీగా హర్భజన్..?



పంజాబ్‌లో నూతనంగా కొలువుదీరిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్‌ను తమ పార్టీ తరపున రాజ్యసభకు నామినేట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. భగవంత్ మాన్ పంజాబ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన కొన్ని గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నారని ఢిల్లీలోని ఆప్ వర్గాల సమాచారం. తాజా ఎన్నికల్లో ఎమ్మెల్యేల సంఖ్యా బలం ప్రకారం ఆప్‌కు కొత్తగా రెండు రాజ్యసభ బెర్తులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే భజ్జీని పెద్దల సభకు పంపాలని పార్టీ కేంద్ర కార్యవర్గం కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. పంజాబ్‌లో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే నిమిత్తం భజ్జీకి మరో కీలక బాధ్యత కూడా అప్పజెప్పాలని ఆప్ యోచిస్తోంది. రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు చేయబోయే జలంధర్ స్పోర్ట్ యూనివర్శిటీ బాధ్యతలను కూడా భజ్జీకే అప్పగించాలని భావిస్తుంది. ఆప్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రధాన అస్త్రంగా వాడుకుంది. దీంతో ఎన్నికల్లో యువత భారీ సంఖ్యలో చీపురు గుర్తుకు ఓట్లేశారు.కాగా, పంజాబ్ కొత్త సీఎం భగవంత్ సింగ్ మాన్‌తో హర్భజన్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్న సంగతి తెలిసిందే. తాజా ఎన్నికల ఫలితాల్లో ఆప్ బంపర్ మెజార్టీ సాధించాక మాన్‌కు హర్భజన శుభాకాంక్షలు కూడా చెప్పారు. ఇటీవల వెలువడిన పంజాబ్ ఎన్నికల ఫలితాల్లో మొత్తం 117 సీట్లకు గాను ఆప్ 92 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి, ఢిల్లీ తర్వాత రెండో రాష్ట్రంలో గద్దెనెక్కింది.

### భారత యువ ఆటగాడికి బంపర్ ఆఫర్.. ఏకంగా ఢిల్లీ క్యాపిటల్స్ తరపున..!

భారత అండర్-19 స్పిన్నర్ కుశాల్ తాంబేకు బంపర్ ఆఫర్ తగిలింది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నెట్ బౌలర్‌గా తాంబే ఎంపికయ్యాడు. కాగా ఐపీఎల్-2022 మెగా వేలంలో పాల్గొన్న తాంబేను కొనుగోలు చేయడానికి ఏ ఫ్రాంచైజీ కూడా ఆసక్తి చూపలేదు. అయితే వేలంలో ఏ జట్టు కొనుగోలు చేయకపోయినా.. ఐపీఎల్‌లో భాగమయ్యే ఛాన్స్‌ను తాంబే కొట్టేశాడు. ఇక అండర్-19 ప్రపంచకప్‌లో తాంబే అద్భుతంగా రాణించాడు. కాగా అతడు సహచర ఆటగాళ్లు యష్ ధుల్, విక్కీ ఓస్వాల్‌ను వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది.ఇక తాంబే.. డేవిడ్ వార్నర్, పంత్ వంటి సీనియర్ ఆటగాళ్లతో డ్రెస్సింగ్ రూమ్‌ను షేర్ చేసుకోబోతున్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**